విశాఖ ఉక్కు పరిరక్షణ కై 8న విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయండి

ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జాన్సన్ బాబు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : విశాఖ ఉక్కు పోరాటానికి నవంబర్ 8తో 1000 రోజులు అవుతున్న సందర్భంగా, విశాఖ స్టీల్ ప్లాంట్ రక్షణ, కడప స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకై నవంబర్ 8న రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బందుకువిద్యార్థి, యువజన సంఘాలు పిలుపునిచ్చాయి. గురువారం అమర్ భవన్ లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు ముందుగా బంద్ పోస్టర్లు విడుదల చేశారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వి.జాన్సన్ బాబు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్య దర్శి పి.రామ్మోహన్ ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎమ్ . యుగేంధర్ పిడిఎస్ఓ రాష్ట్ర సహాయ కార్యదర్శి గౌతమి మాట్లాడుతూ విద్యార్థి యువజన సంఘాలు తలపెట్టిన ఈ రాష్ట్ర స్థాయి విద్యాసంస్థల బంద్ కు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని 32 మంది ప్రాణ బలిదానం, 23 వేల ఎకరాల విస్తీర్ణంలో కేవలం 4800 కోట్ల పెట్టుబడితో ప్రారంభమై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు దాదాపు 54 వేల కోట్లు తిరిగి చెల్లించి 32 లక్షల టన్నుల నుంచి 74 లక్షల టన్నులకు సామర్థ్యాన్ని పెంచుకొని నేడు మూడు లక్షల కోట్లు విలువ చేసే ఆస్తులతో లక్షల మందికి ఉపాధిని కల్పిస్తూ విశాఖ అభివృద్ధిలో కీలకపాత్ర పోషించిన స్టీల్‌ప్లాంట్‌ను కారు చవకగా తమ అన్యాయులైన అదానీ అంబానీలకు కట్టబెట్టడానికి కేంద్ర బిజెపి ప్రభుత్వం చేస్తున్న కుట్రలను ఈ బంద్ సందర్భంగా విద్యార్థి యువజ నల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని, ఈ క్రమంలో తమ సంఘాల నుంచి అన్ని రకాలుగా సహకారం ఉంటుందని తెలియజేశారు. బంద్ కార్యక్రమంలో ఈ కాలంలో దీనికి అన్ని రాజకీయ పార్టీలు.కార్మిక ప్రజాసంఘాలు మద్దతివ్వాలని కోరారు విద్యాసంస్థలు విద్యార్థులు స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాటంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు, ప్రజలు, విద్యా సంస్థల యామాన్యాలు ఈ బంద్ లో స్వచ్ఛదంగా లక్షలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో . ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎన్.నాగభూషణం ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు బూర వాసు ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వెంకటేష్ , రాము, పిడిఎస్ఓ నాయకులు రాకేష్ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రుద్రరాజు, హరీష్ , పి. గౌరీశంకర్, ఎ. సుమన్ తదితరులు పాల్గొన్నారు.

రేపు సామాజిక సాధికార బస్సు యాత్ర

మండల పార్టీ అధ్యక్షుడు జగ్గిబాబు

విశాలాంధ్ర-వేపాడ :ఈ నెల 4వ తేదీ మధ్యాహ్నం 3 గంట లకు నియోజకవర్గ కేంద్రమైన శృంగవరపుకోట దేవి బొమ్మ కూడలిలో సామాజిక సాధికార బస్ యాత్ర కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల పార్టీ అధ్యక్షులు ముమ్ములూరి జగ్గిబాబు ఒక ప్రకటనలో తెలిపారు.స్థానిక ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అధ్యక్షతన జరగబోయే సామాజిక సాధికార బస్‌యాత్రకు బిసి, ఎస్సి, ఎస్టి, మైనార్టీ మంత్రులు మ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ముఖ్య నాయకులు హాజరై ప్రభుత్వం చేపట్టిన అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు తెలియజేసి ప్రజామద్దతు కోరుటకు అలాగే రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని పార్టీ చేయబోయే కార్యక్రమాలను తెలియజేయుటకు ఈ బస్సు యాత్ర చేపడుతున్నారు. కావున మండల పెద్దలు ఎంపీపీ,జడ్పీటీసీలు సర్పంచ్ లు ఎంపీటీసీలు కన్వీనర్లు గృహసారదులు, ముఖ్యనాయకులు కార్యకర్తలు బాధ్యత వహించి మన గ్రామాలకు నిర్దేశించిన ప్రకారం ప్రజలను తీసుకుని రావాలని ఆయన కోరారు.

మద్యం మాఫియా డాన్ జగన్ రెడ్డి : కోళ్ల...

విశాలాంధ్ర-కొత్తవలస: రాష్ట్రంలోనే కాకుండా దేశంలోనే మద్యం మాఫియా డాన్ గా జగన్మోహన్ రెడ్డి ఎదిగాడని ఎస్.కోట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే,టడిపి సీనియర్ నాయకురాలు కోళ్ల లలిత కుమారి విమర్శించారు. గురువారం ఆమె కొత్తవలస లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసారు. ఈసందర్భంగా ఆమె జగన్ పై తీవ్ర విమర్శలు చేసారు. జగన్ కి అన్నిరాష్ట్రాల మద్యం డిపోలతో సంబంధం ఉందని పేర్కొన్నారు. టిడిపి అధినేత చంద్రబాబును అక్రమ కేసుల్లో ఇరికించి టీడీపిని వీక్ చేసి మరలా అదికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని లూటీ చేద్దామని జగన్ ప్లానని ఎద్దేవా చేసారు.చంద్రబాబు బెయిల్ పై వచ్చేటప్పటికి జగన్ తో పాటు వారి పేటిఎం బ్యాచ్ మతిస్థిమితం కోల్పోయారని తెలిపారు. రాష్ట్రంలో మద్యం ఏరులై పారుతోందని మద్యపాన నిషేధం మాట ఏమైందని ప్రశ్నించారు. మద్యం కుంభకోణం చేసి 24 వేల కోట్ల రూపాయల ప్రజా సంపదను లూటీ చేసిన జగన్ బారీ మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. జగన్ అదికారంలోకి వచ్చాక సుమారు 30 వేలమంది ప్రజలు జగన్ కంపెనీల మందు తాగి చనిపోయారని తెలిపారు.తిరిగి చంద్రబాబును మద్యం కేసులో ఇరికించాలని చూస్తున్నాడని మండిపడ్డారు. రోడ్లపై తట్టడు మట్టికూడా వేయని వైసిపి నేతలు బస్సుయాత్ర చేయడం విడ్డూరని హేలన చేసారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కెబిఎ రాంప్రసాద్, లాలం అర్జునరావు, కోళ్ల శ్రీను ఇతర నేతలు పాల్గొన్నారు.

విజయనగరం జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలి

విశాలాంధ్ర-గజపతినగరం: విజయనగరం జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనా రాయణ డిమాండ్ చేశారు గురువారం గజపతినగరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సమగ్రంగా పరిశీలించకుండా నిర్లక్ష్యం వహిస్తుందని ఆరోపించారు ప్రాజెక్టుల వద్ద నీరు ఉన్న ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా ఆఖరి ఆయకట్టు వరకు అందడం లేదన్నారు ఈ సమావేశంలో సిపిఎం నాయకులు బిరాంబాబు జి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని బాలుడు మృతి

విశాలాంధ్ర-జామి: మిఠాయి దుకాణం నడుపుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్న ఆ కన్నతల్లికి పుత్ర శోకం మిగిలింది. దుకాణం మూసివేసిన అనంతరం తన తల్లిని తీసుకు వద్దామని బైక్‌పై వెళ్లిన కుమారుడు మార్గ మధ్యంలోనే రోడ్డు ప్రమాదానికి గురై మరణించిన సంఘటన మండలంలోని కొత్త భీమసింగిలో జరిగింది . వివరాల్లోకి వెళితే..... భీమసింగి పంచాయితీ చిల్లపాలెం గ్రామానికి చెందిన ఎంౖడెడ్డిఅవినాష్ (15) బుధవారం రాత్రి 9 గంటల సమయంలో భీమసింగిలో మిఠాయి దుకాణం మూసి వేసిన అనంతరం తన తల్లిని తీసుకు ఇంటికి తీసుకువచ్చేందుకు మోటార్ సైకిల్ పై వెళుతుండగా కొత్త భీమసింగి జంక్షన్లో విజయనగరం నుంచి అనకాపల్లి వెళుతున్న ఆర్టీసీ బస్సు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో అవినాష్ తలకు బలమైన గాయాలయ్యాయి. వెంటనే అతనిని విశాఖలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం తెల్లవారుజామున మరణించాడు. రోజంతా తమ కళ్ళముందే తిరిగిన కుమారుడు అకాల మరణం చెందడంతో ఆ కుటుంబం శోక సంద్రంలో మునిగిపోయింది. స్థానిక పెద్దలు సంజీవి, ధనియాల పైడిరాజు, మజ్జి హరికృష్ణ, గేదెల వెంకటరమణ తదితరులు కుటుంబానికి సంతాప వ్యక్తం చేసి సహాయ కార్యక్రమాలు చేపట్టారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు జామి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షతో చేరువైన వైద్య సేవలు

ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు

విశాలాంధ్ర-బొబ్బిలి : రాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగానికి అధిక ప్రాధన్యం ఇస్తూ పేదల ఆరోగ్యానికి భరోసా కల్పిసుందని ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు అన్నారు.గురువారం బొబ్బిలి పురపాలక సంఘం పరిధిలో మల్లంపేటలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరానికి ఎమ్మెల్యే శంబంగి హాజరయ్యారు.ముందుగా వైద్య శిబిరాన్ని ఆయన సందర్శించి అక్కడి ప్రజలుకు వైద్య సేవలు అందుతున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంబంగి మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రజలకి వైద్య సేవలు మరింత చేరువయ్యాయని తెలిపారు.పేదల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వేల కోట్ల రూపాయలను ఖర్చు చేస్తున్నారన్నారు.రాష్ట్రంలో పేదలకు నాణ్యమైన వైద్యం అందిస్తు ఖరీదైన మందులను అందజేస్తు వారి ఆరోగ్యానికి భరోసా కల్పిస్తున్నారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణారావు, బుడా ప్రతినిధి ఇంటి గోపాలరావు,మున్సిపల్ కమిషనర్ ఎస్.శ్రీనివాసరావు, వార్డు కౌన్సిలర్లు తెంటు పార్వతి,కొర్లపు రామారావు,వైసీపీ నాయకులు పోల వెంకట రమణ,వైద్య సిబ్బంది, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

4, 5 తేదీల్లో పోలింగ్ కేంద్రాల వద్ద దరఖాస్తుల స్వీకరణ

కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి

విశాలాంధ్ర-విజయనగరం: భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చేపట్టిన ప్రత్యేక సంక్షిప్త సవరణ-2024లో భాగంగా నవంబరు 4, 5 తేదీల్లో ప్రత్యేక ప్రచార రోజులుగా నిర్వహిస్తున్నామని, ఈ రోజుల్లో జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద బూత్ స్థాయి అధికారులు అందుబాటులో వుంటూ ఓటర్ల జాబితాలో సవరణలు, కొత్తగా ఓటర్ల నమోదుకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరిస్తారని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి తెలిపారు. శని, ఆదివారాల్లో ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు బి.ఎల్.ఓ.లకు నేరుగా దరఖాస్తులు సమర్పించవచ్చని పేర్కొన్నారు. వచ్చే ఏడాది జనవరి 1, ఏప్రిల్ 1, జూలై 1, అక్టోబరు 1, 2024 నాటికి 18 సంవత్సరాల వయస్సు నిండిన లేదా నిండుతున్న వారు ఈ ఏడాది డిసెంబరు 9వ తేదీలోగా కొత్తగా ఓటరు నమోదుకోసం దరఖాస్తు చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు. వీరు ఫారం-6లో తమ దరఖాస్తును సమర్పించవలసి వుంటుందన్నారు. భారతీయ పాస్‌పోర్టు కలిగి విదేశాలలో వుంటున్న భారతీయులు ఓటరుగా నమోదుకోసం 6ఏ ఫారంలో దరఖాస్తు చేసుకోవలసి వుంటుందన్నారు. ఓటరు జాబితాలో ప్రస్తుతం వున్న పేరును తొలగించడానికి లేదా జాబితాలో పేరు చేర్చడానికి వ్యతిరేకంగా అభ్యంతరం తెలుపుటకు ఫారం-7లో దరఖాస్తు చేయాలని తెలిపారు. ఓటర్ల జాబితాలోని పేర్ల మార్పులు, దిద్దుబాట్లు, అదే శాసనసభా నియోజకవర్గంలో చిరునామా మార్పు, ఒక శాసనసభ నియోజకవర్గం నుంచి వేరొక నియోజకవర్గానికి పేరు మార్పు, ఓటరు ఫోటోగుర్తింపు కార్డు మార్పు, పి.డబ్ల్యు.డి. గుర్తింపుకోసం ఫారం-8లో దరఖాస్తు చేయాల్సి వుంటుందన్నారు. ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారిగా వ్యవహరించే తహశీల్దార్ కార్యాలయాల్లోనూ, బొబ్బిలి, విజయనగరం మునిసిపల్ కమిషనర్ కార్యాలయాల్లో, బి.ఎల్.ఓ. కార్యాలయాల్లో దరఖాస్తులు సమర్పించవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు

ఆన్‌లైన్‌లోనూ దరఖాస్తు చేసుకొనే అవకాశం....

ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు సమర్పించదలచిన వారు నేషనల్ ఓటర్ సర్వీస్ పోర్టల్ www.nvsp.in లో లాగిన్ అయి దరఖాస్తులు సమర్పించవచ్చన్నారు. మొబైల్ ఫోన్ ద్వారా కూడా ఆన్ లైన్ దరఖాస్తులను సమర్పించవచ్చని, దీనికోసం గూగుల్ ప్లే స్టోర్‌లో, ఏపిల్ ఫోన్ కలిగిన వారు ఏప్ స్టోర్ నుంచి ఓటర్ హెల్ప్ లైన్ మొబైల్ యాప్ ను డౌన్‌లోడ్ చేసుకొని పేరు నమోదు, అభ్యంతరాలు, సవరణలకు దరఖాస్తులను సులభంగా సమర్పించవచ్చని తెలిపారు. ఎన్నికలకు సంబంధించిన మరింత సమాచారం, సహాయం కోసం టోల్ ఫ్రీ నెంబరు 1950కు డయల్ చేయవచ్చన్నారు. లేదా తమకు సమీపంలోని ఓటర్ల నమోదు అధికారి, సహాయ ఓటర్ల నమోదు అధికారి(తహశీల్దార్), జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయాన్ని సందర్శించి తగు సమాచారం పొందవచ్చని పేర్కొన్నారు. ఓటర్ల నమోదు, జాబితాలో సవరణలకోసం భారత ఎన్నికల సంఘం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

సారవంతమైన మట్టి సేకరణ

విశాలాంధ్ర-మెరకముడిదాం: నరేంద్ర మోడీ ప్రతిష్టాత్మ కంగా నిర్వహించిన నామట్టి నా దేశం కార్యక్రమంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథ ఏపీఓ కే చంద్రశేఖర్ పాల్గొన్నారు. మంగళ వారం నాడు దేశ రాజధాని ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సమక్షంలో నిర్వహించే మేరా మాటి. మేరా దేశ్ కార్యక్రమమునకు మండ లంలోని అన్ని గ్రామ పంచాయతీల నుండి సారవంతమైన మట్టి సేకరించి ఉపాధి హామీ ఏపీవో చంద్రశేఖర్ ఢిల్లీ తీసుకొని వెళ్లి కార్యక్రమంలో పాల్గొన్నారు. వీరితో పాటు అదనపు కార్యక్రమం అధికార వారు కూడా పాల్గొన్నారు.

సిమెంట్ రోడ్డు ప్రారంభం

విశాలాంధ్ర-భోగాపురం: భోగాపురం గ్రామంలో పంచాయతీ కార్యాలయం నుండి బొల్లు వీధి వరకు నూతనంగా నిర్మించిన సిమెంట్ రహదారిని నెల్లిమర్ల శాసనసభ్యుడు బడ్డుకొండ అప్పలనాయుడు గురువారం ప్రారంభించారు. సుమారు పది లక్షలు మండల పరిషత్ నిధులతో ఈ రోడ్డును నిర్మించారు. అలాగే భోగాపురం బజారు సెంటర్ నుండి పంచాయతీ కార్యాలయం వరకు ఉన్న రోడ్డును కూడా త్వరగా నిర్మించాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పడాల శ్రీనివాసరావు, వైస్సార్ మండల కన్వీనర్ ఉప్పాడ సూర్యనారాయణ రెడ్డి, కొమ్మూరు సుభూషణ రావు, పడాల భాను ప్రకాష్, సుందర హరీష్, రాష్ట్ర డైరెక్టర్లు, సర్పంచులు ఎంపిటిసీ లు నాయకులు పాల్గొన్నారు.

ఫ్యామిలీ డాక్టర్ ని సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-నెల్లిమర్ల: ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని రోగులు సద్విని యోగం చేసుకోవాలని కొండవెలగాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు స్వప్న గాయిత్రి వెల్లడించారు. నెల్లిమర్ల మండలం కొండగుంపాంలో గురువారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రోగులకు వైద్యసేవలందించారు. బీపీ, షుగర్ రోగులకు తనిఖీలు నిర్వహించారు. వెల్నెస్ కేంద్రాలలో దీర్ఘకాలిక రోగులకు నిరంతరం వైద్యసేవలు అందుతాయని చెప్పారు. కార్యక్రమంలో ఎంఎల్ హెచ్ భాగ్యలక్ష్మి, సచివాలయ ఆరోగ్య కార్యదర్శి శాంతికుమారి, ఆశలు పాల్గొన్నారు.

వైసీపీ పాలనలో వెనుకబడ్డ వర్గాల ప్రజల ఇబ్బందులు

విశాలాంధ్ర-చీపురుపల్లి : వైసీపీ పాలనలో వెనుకబడిన వర్గాల ప్రజలందరూ తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని చీపురుపల్లి నియోజకవర్గ బీసీ నాయకులు వెన్నె సన్యాసి నాయుడు, దన్నాన రామచంద్రుడు, ముల్లు రమణ, వెంపడాపు రమణ మూర్తి అన్నారు. గురువారం చీపురుపల్లి టిడిపి కార్యాలయంలో టిడిపి నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ వైసిపి నాలుగేళ్లలో బీసీల పైన కక్ష గట్టి అక్రమ కేసులు పెడుతున్నారని అన్నారు. రాజకీయంగా బీసీలను అణగదొక్కాలని చూస్తున్నారని అన్నారు. తెలుగుదేశ ప్రభుత్వ హయాంలో ఆదరణ పథకం ద్వారా బీసీలకు ఉపాధి కల్పించడం కొరకు పనిముట్లు ఇవ్వటం జరిగిందన్నారు. బీసీలును అణగద్రొక్కి సామాజిక సాధికార బస్సు యాత్ర చేయటం దారుణం అన్నారు. కార్యక్రమంలో మండల అప్పలనాయుడు, మహంతి అప్పలనాయుడు, దాసరి శివప్రసాద్, కమ్మండి శ్రీరాములు, మీసాల శ్రీధర్ నాయుడు, మీసాల కాశీ, నాగులపల్లి నారాయణ రావు, మంత్రి గోవింద, కమ్మండి రమణ, అంపోలు సత్యం తదితరులు పాల్గొన్నారు.

SUIT SUMMONS

IN THE HONOURABLE COURT OF JUNIOR CIVIL JUDGE, SRUNGAVARAPUKOTA

O.S. 102/2023. 1.A 565/2023

Between:

Gorle Eswara Appa Rao and another,
... Plaintiffs,

And:

Gorle Mahalaxmi and three others,
... Defendants,

TO.

D4- Yerra Demudamma w/o Yerra polipilli, Kottabhoomi village h/o Srungavaram of K-kotapadu mandal in Anakapalli dist..

HG. 9-11-2023

Whereas the above named plaintiff has instituted the above suit and petition under 39 rule 1 of cpc against you for the suit claim. You are here by summoned to appear in the above said court in person or by a pleader duly instructed and to answer all questions relating the above suit and able to answer all such questions with in 30 (Thirty) days from the date of receipt of this summon.

On this **09-11-2023** at **10-30** A.M in the forencon to answer your claim and on the fixed for you appearance is appointed for the final disposal of the above suit. You must be prepared to produce on that day all the witnesses upon whose evidence and all the documents upon which you intend to file in support of your defense, in the default of your appearance on above said date, the suit will be heard and determined in your absence as exparty.

R. Satyanarayana., M.A.L.L.B
Advocate
SRUNGAVARAPUKOTA
Vizianagaram Dist.
Mob: 9959234766

యూటిఎఫ్ స్వర్ణోత్సవ ప్రారంభ వేడుకలను జయప్రదం చేయండి : ఆహ్వాన పోస్టరు విడుదల

విశాలాంధ్ర-బెలగాం : యూటిఎఫ్ స్థాపించి 50 సం.లైన సందర్భంగా స్వర్ణోత్సవ ప్రారంభ వేడుకలు ఈ నెల 5వ తేదీ ఆదివారం ఉదయం గం॥ 9.30కు ర్యాలీతో ప్రారంభమౌతుందని ఈ ర్యాలీ పార్వతీపురం డిఈఓ కార్యాలయం నుండి ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు సాగి అనంతరం జూనియర్ కళాశాల వద్ద స్వర్ణోత్సవ వేడుకల సభ జరుగుతుందని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శిలు టి. రమేష్, ఎస్. మురళీమోహన్ రావులు తెలిపారు. ఈ వేడుకలకు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఎస్టీ కమిషన్ చైర్మన్ డా. డివిజి శంకరరావు, స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు, టిడిపి పార్టీ పార్వతీపురం నియోజకవర్గ ఇంచార్జి బోనెల విజయ్ చంద్ర, యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు టిఎన్. వేంకటేశ్వర్లు హాజరవుతారని తెలిపారు. ఈ వేడుకలు పండుగ వాతావరణంలో జరుగుతాయని అన్నారు. ఈ వేడుకలలో ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించడంలో ఈ 50 సం.లలో యుటిఎఫ్ చేసిన కృషి గురించి వివరిస్తామని తెలిపారు. ఈ వేడుకలను మన్యం జిల్లాలో ఉన్న ఉపాధ్యాయులు అందరూ హాజరై జయశ్రుధం చేయాలని కోరారు. ఈసందర్భంగా ఆహ్వాన పోస్టరు విడుదల చేశారు.

అసైన్మెంటు భూముల హక్కుల పంపిణీకి ఏర్పాట్లు చేయండి

విశాలాంధ్ర-పార్వతీపురం: నవంబరు 14న జరుగునున్న అసైన్మెంటు భూముల హక్కుల పంపిణీ కార్యక్రమానికి గాను అవసరమైన ఏర్పాట్లు పూర్తిచేయాలని సి.సి.ఎల్.ఎ. స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ జి. సాయి ప్రసాద్ తెలిపారు. గురువారం సి.సి.ఎల్.ఎ. స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ జి. సాయి ప్రసాద్, సర్వే అండ్ సెటల్మెంటు కమీషనరు సిద్దార్ధ జైన్ తో కలిసి జిల్లా కలెక్టర్లు, జాయింటు కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రీసర్వే పై సమీక్ష నిర్వహించారు. సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ 20 సంవత్సరాలు ముందు పంపిణీ చేసిన అసైన్ మెంటు భూములకు శాశ్వత హక్కులు దఖలు పరుస్తూ ధృవపత్రాలు పంపిణీ కార్యక్రమాన్నిఈనెల 14న ముఖ్యమంత్రి ప్రారంభిస్తారని అందుకు కావలసిన పత్రాలనన్నింటిని సిద్ధంచేయాలని తెలిపారు. ఎస్.సి.లకు శ్మశాన వాటిక ల కొరకు భూ సేకరణ పూర్తిచేయాలని తెలిపారు. ఈసమీక్షా సమావేశంలో కలెక్టరు నిశాంత్ కుమార్, జేసీ ఆర్. గోవిందరావు, జిల్లా రెవిన్యూ అధికారి జె.వెంకటరావు, సర్వేఅదికారులు పాల్గొన్నారు.

బీటి రహదారుల నిర్మాణానికి ఎమ్మెల్యే శ్రీవాణీ శంకుస్థాపన

విశాలాంధ్ర-కురుపాం: మండలంలోని నీలకంఠాపురం పంచాయతీలో గల పలు గిరిజన గ్రామాలకు బిటి రహదారి నిర్మాణ పనులను ఎమ్మెల్యే పాముల పుష్ప శ్రీవాణి గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జుంబిరి బీటీ రోడ్డు నుండి నాయుడు గూడ వయా పెద్దగూడ వరకు 2.60 కిలోమీటర్లు రూ. కోటి యాభై లక్షలు, పెద్దగూడ నుండి కొత్తపేట జంక్షన్ వరకు 40 మీటర్లు రూ 32 లక్షలు , పెద్దగూడ కొత్తపేట రోడ్డు నుండి సిరిపురం గ్రామం వరకు 1.80 కిలోమీటర్లు రూ కోటి 35 లక్షలు మొత్తం మూడు రోడ్లకు గాను మూడు కోట్ల 17 లక్షల రూపాయలతో నిర్మాణ పనులు జరుగుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఎ. మన్మధరావు,ఎంపిపి శెట్టి పద్మావతి, జెడ్పీటీసీ జి. సుజాత, జిల్లా కో ఆప్షన్ సభ్యులు షేక్ నిషార్, మండల కన్వీనర్ గౌరీశంకర్, వైసీపీ వాణిజ్య విభాగాల అధ్యక్షులు అందవరపు కోటేశ్వరరావు, ఐటీడీఏ డిఇఇ సింహాచలం, ఏ ఈ అప్పారావు, ఎంపీటీసీలు, సర్పంచులు , వైసిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఏరియా ఆసుపత్రిలో టెలి ఎక్స్ రే యూనిట్ ఏర్పాటు

విశాలాంధ్ర-సీతంపేట: స్థానిక ఏరియా ఆసుపత్రిలో గురువారం టెలి ఎక్స్రే రే యూనిట్ రోగులకు మెరుగైన వైద్య సేవలు నిమిత్తం అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ శ్రీనివాసరావు తెలిపారు. అదేవిధంగా ఏరియా ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య సేవలు అందించడం జరుగుతుందని అన్ని విభాగాల వైద్యాధికారులకు ఏరియా ఆసుపత్రిలో అందుబాటులో ఉంటున్నారని ఏరియా ఆసుపత్రిలో రోగులకు అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి, మెరుగైన వైద్య సేవలతో పాటు మందులు అందిస్తున్నట్లు తెలియజేశారు. ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఏరియా ఆసుపత్రి సముదాయంలో అదనపు భవనాల నిర్మాణాలు కూడా త్వరలో ప్రారంభం కానున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఎక్స్ రే యూనిట్ ఇన్స్టాల్ చేసిన సిబ్బంది పాల్గొన్నారు.

లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలి

డిఆర్డిఎ పిడి కిరణ్ కుమార్

విశాలాంధ్ర-కురుపాం: నిర్ణీత కాల వ్యవధిలో నిర్దేశించిన లక్ష్యాలను సిబ్బంది పూర్తి చేయాలని డిఆర్‌డిఏ పిడి పి.కిరణ్ కుమార్ ఆదేశించారు. గురువారం మండల సమైక్య కార్యాలయం వద్ద ఏపిఎం ఇ వి కిషోర్ ఆధ్వర్యంలో సిబ్బంది రివ్యూ సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా వైయస్సార్ క్రాంతి పథకం ద్వారా మహిళలకు అందిస్తున్న పథకాలు, మహిళా సంఘాల పొదుపులు, లోకోస్ యాప్ ప్రొఫైల్ మానిటర్ అప్డేషన్ ,జగనన్న తోడు,స్త్రీ నిధి కొత్త లోన్స్ రికవరీ, డిసిబి ఉన్నతి డిసిబి, మహిళా మార్ట్ వాటా ధనము, హౌసింగ్ లోన్స్ మంజూరు ,వైఎస్ఆర్ చేయూత గ్రౌండేంగ్ తదితర అంశాలపై రివ్యూ చేసి సిబ్బందికు నిర్దేశించిన టార్గెట్‌ను సంబంధిత సమయములో పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో స్త్రీ నిధి మేనేజర్,సీసీ లు ,వి. ఓ ఏ లు పాల్గొన్నారు.

కోరన్న, మంగన్న ఆశయసాధనకు కృషి చేయాలి

సిపిఐ ఎంఎల్ లిబరేషన్...

పార్వతీపురం మన్యం జిల్లా కన్వీనరుగా సంగం

విశాలాంధ్ర-బెలగాం : గిరిజన సమస్యలపై పోరాడి అశువులు బాసిన కోరన్న మంగన్న ఆశయ సాధనకు మనమంతా కృషి చేయాలని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ కేంద్ర కమిటీ సభ్యులు బుగత బంగారురావు, జాతీయ కార్యదర్శి పిఎస్అజయ్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కోరన్న, మంగన్న వర్ధంతి సందర్భంగా రెండురోజులపాటు రాజకీయ శిక్షణా తరగతులు పార్వతీపురం రైతుబజారు సమీపంలో గల రిటైర్డ్ ఉద్యోగుల భవనంలో నిర్వహించారు. అనంతరం పార్వతీపురం మన్యం జిల్లా లీడింగ్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా బుగత బంగారురావు, అజయ్ కుమార్ తోపాటు సిపిఐ ఎంఎల్ లిబరేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులు తామాడ సన్యాసిరావు, జాతీయ కార్యవర్గ సభ్యులు ఎం. మల్లేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా గిరిజనులు తమ హక్కులకోసం పోరాటాలు చేస్తున్నప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వారిని పట్టించుకోవడంలేదని, గిరిజనులను అన్ని విధాలా ఆదుకునే విధంగా మనం పోరాడాలన్నారు. కోరన్న, మంగన్న, వెంపటాపు సత్యం, ఆదిభట్ల కైలాసం, పంచాది కృష్ణమూర్తి వంటి ఎంతోమంది పోరాట యోధులను స్ఫూర్తిగా తీసుకొని గిరిజన హక్కులపై పోరాడాలని పిలుపు నిచ్చారు. అనంతరం 19 సభ్యులతో జిల్లా లీడింగ్ కమిటీని ఎన్నుకున్నారు. పార్వతీపురం మన్యం జిల్లా కన్వీనర్‌గా పి.సంగంతో పాటు కమిటీలో ఎఐ సిసిటియు నాయకులు అజ్జరాపు దామోదరరావు, కద్రక ప్రమీల, కొండగొర్రి శశిరేఖ, గంటా చిన్నారావు, హిమరిక భాస్కరావు, కద్రక నీలకంఠం, గంట లక్ష్మి, మీనక చిన్నారావు, బెజ్జపరపు వెంకటరమణ, కొచ్చర్ల శ్రీను, బేతాళం రమేష్, వెంపటాపు భారతి, గరుగుపల్లి శివ, కొత్తపల్లి రాజేష్, కద్రక పోలమ్మ, నామాల గంగమ్మ, అడ్డాకుల సరస్వతి, విద్యారపు లక్ష్మి, సూరపాటి మంగ ఉన్నారు.

నేడు సీతంపేటలో జగనన్నకు చెబుదాం

విశాలాంధ్ర-సీతంపేట: మండలస్థాయిలో జిల్లా కలెక్టర్ నేతృత్వంలో నిర్వహించే జగనన్నకు చెబుదాం కార్యక్రమం శుక్రవారం సీతంపేట మండలంలో నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. శుక్రవారం ఉదయం 10 గంటల నుండి జగనన్నకు చెబుదాం కార్యక్రమం ఐటిడిఎ కార్యాలయంలో జరుగుతుందని ఆయన చెప్పారు. ప్రజలు తమ అర్జీలను సమర్పించవచ్చని తెలిపారు.

ఆవిరిలో "బాబు ష్యూరిటి-భవిష్యత్తు గ్యారెంటీ

విశాలాంధ్ర-కురుపాం: మండలములోనితిత్తిరి పంచయితీ, తిత్తిరి,కమలగూడ, తొంపాలపాడు, ఆవిరి గ్రామాలలో "బాబు ష్యురిటి-భవిష్యత్తు గ్యారెంటీ"కార్యక్రమం కురుపాం నియోజకవర్గ ఇంచార్జి తోయక జగదీశ్వరి ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రతీ ఇంటిటికి వెళ్లి మేనిఫెస్టోలో అంశాలను ప్రజలకు వివరించటం జరిగింది. మండల కన్వీనర్ కొండయ్య , మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కోలా రంజిత్ కుమార్, జిల్లా మాజీ కో ఆప్షన్ మెంబర్ రంజిత్ కుమార్ నాయకో, అరకు పార్లమెంట్ ఎస్టీ సెల్ అధికార ప్రతినిధి నందివాడ కృష్ణబాబు , మాజీ ఎంపీటీసీ బిడ్డిక కదాయ్ , రాష్ట్ర టిఎన్ ఎస్ ఎఫ్ మీడియా కోఆర్డినేటర్ సుకేష్, మాజీ సర్పంచ్ సుబ్బలక్ష్మి , మాసయ్య , యువరాజు , సాయి మరియు తెలుగుదేశం పార్టీ మరియు కార్యకర్తలు , కుటుంబ సభ్యులు పెద్దయెత్తున పాల్గోన్నారు.

త్వరితగతిన నిర్మాణాలు పూర్తిచేసేలా ఇంజినీరింగ్ అధికారులు దృష్టి సారించాలి

ఎమ్మెల్యే అలజంగి జోగారావు

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని సచివాలయం భవనాలు, ఆర్బికే కేంద్రాలు, వెల్‌నెస్ కేంద్రాల నిర్మాణాలతో పాటు జలజీవన్ మిషన్ పనులు వేగవంతం అయ్యేలా పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యుఎస్ ఇంజినీరింగ్ అధికారులు దృష్టిసారించాలని ఎమ్మెల్యే అలజింగి జోగారావు తెలిపారు. గురువారం సీతానగరం మండల పరిషత్ సమావేశం ఎంపిపి బలగ రవణమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే జోగారావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఎంపిడిఓ కృష్ణ మహేష్ రెడ్డి శాఖల వారీగా అధికారులతో మాట్లాడించి, సభ్యుల సందేహాలను నివృత్తి చేశారు.అన్నిశాఖల అధికారులు 35 గ్రామ పంచాయతీ అభివృద్ధి పనులపై దృష్టి పెట్టాలని, సమస్యలు పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు. జగనన్న ఆరోగ్య సురక్ష తరహాలో అంతా కలిసికట్టుగా ఉండి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషిచేయాలని కోరారు. త్వరితగతిన నిర్మాణాలు, అభివృద్ధి పనులు వేగవంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామాల్లో అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులు,జలజీవన్ మిషన్ పనులు వేగవంతంగా జరిగేలాచూడాలని ఎంపిడిఓను కోరారు. సభకు అన్నిశాఖల అధికారులు హాజరు కావాలని ఎంపిపి బలగ రవణమ్మ కోరారు. సభకు ప్రజా ప్రతినిధులు తరుపున వారి భర్తలు హాజరైన సమస్యలేదు కానీ వారు అడిగే ప్రశ్నలకు సభలో సమాధానాలు ఇవ్వడం జరగదని ఎంపిడిఓ తెలిపారు.రానున్న సమావేశాల్లో పదిరోజుల ముందు ప్రశ్నలు లిఖిత పూర్వకంగా అడిగితే సమావేశం రోజున సభ్యుల ప్రశ్నలకు సమాధానం ఇవ్వడం జరుగుతుందనన్నారు. మండలంలో నాలుగు స్టోన్ క్రషర్లు ఉండగా మైనింగు అధికారులు సమావేశానికి రాకపోవడంవల్ల తమకు ఉండే సందేహాలను ఎవరు పరిష్కారం చేస్తారని ఇప్పలవలస సర్పంచ్ చింతల లక్ష్మణరావు ప్రశ్నించారు. పెద్ద ఎత్తున క్రషర్లు ద్వారా మెటల్, రాయిబుగ్గి , స్టోన్ తదితర సంపద తరలివెళ్తున్న దానికి సంబందించి సీనరిచార్జీలు ఏళ్ళతరబడి పంచాయతీలకు జమకావడంలేదని ఆయన తెలిపారు. దీనిపై పలుసార్లు పిర్యాదులు చేసిన ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు. దీంతోపాటు ఇటీవల పెద్దఎత్తున రైల్వే పనులు కోసం అనుమతులు లేకుండా గుత్తేదారు జెసిబిలుపెట్టి లారీలతో గ్రావెల్ ను తరలిస్తున్నట్లు తెలి పారు. దీనిపై సంబ oదిత అధికారులు దృష్టి సారించాలని, పంచాయతీల సీనరి చార్జీలు చెల్లించాలని కోరారు. కరువు పరిస్థితులు గూర్చి, రీసర్వే గూర్చి, డీలర్లు అందజేస్తున్న నిత్యా వసర సరుకుల కోత తదితర అంశాలపై సభ్యులు ప్రశ్నించారు. ఈసర్వసభ్య సమావేశంలో ఎంపిపితోపాటు జెడ్పీటీసీ బాబ్జి, ఎంపిడిఓ కృష్ణమహేష్ రెడ్డి, వైస్ఎంపిపి నారాయణ, ఈఓపిఆర్డీ వర్మ ఇంజినీరింగ్ అధికారులు మౌళి,పవన్, జానకీరాం, ఏఓ అవినాష్, ఎంఈఓ సూరిదేముడు, వైద్యులు శిరీష, రాదాకాంత్, పశువైద్యులురామారావు ఐసీడీఎస్ పిఓ సుగుణ,వెలుగు ఏపిఎం శ్రీరాములు, ఏపిఓ భాను, ఆర్ఐ శ్రీనివాసరావు,ఎంపీటీసీలు,సర్పంచులు,నాయకులు, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు. అంతాకలిపి ఎమ్మెల్యే జోగారావుతో ఎంపిడిఓ కార్యాలయం ఎదుట గ్రూప్ ఫోటో తీసుకొన్నారు. ...

4న జరిగే సామాజిక సాధికారిక బస్సుయాత్రను విజయవంతం చేయాలి

జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-శృంగవరపుకోట : శృంగవరపుకోట నియోజకవర్గ కేంద్రంలో ఈనెల 4న జరపతలపెట్టిన సామాజిక సాధికారిక బస్సు యాత్రను విజయవంతం చేయాలని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు ప్రజలకు పిలుపునిచ్చారు. సన్నాహక కార్యక్రమంలో భాగంగా శృంగవరపుకోట పట్టణానికి విచ్చేసి బస్సు యాత్ర జరిగే ప్రాంతాన్ని స్థానిక ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, బస్సు యాత్రల ఇంచార్జ్ అబ్బిరెడ్డితో కలిసి స్థానిక దేవిగుడి జంక్షన్ వద్ద విశాఖ-అరకు ప్రధాన రహదారిలో ఈ బస్సు యాత్ర జరిపేందుకు గల అవకాశాలను గురువారం పరిశీలించారు. ఈ సందర్భముగా స్థానిక విలేకరుల సమావేశంలో జెడ్పీ చైర్మన్ మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి నెరవేర్చినట్లు స్పష్టం చేశారు. గ్రామాల్లో సచివాలయాలు, వాలంటీర్ల వ్యవస్థ ఏర్పాటు చేసి ప్రజలు ఎవరి చుట్టూ ఎక్కడికి తిరగకుండా నేరుగా ఇంటి వద్దకే సంక్షేమ పథకాలను అందించిన ఘనత సీఎం జగనన్నదే అన్నారు. అలాగే జనవరి నుంచి అవ్వాతాతలు, వికలాంగులకు రూ.3000 పెన్షన్ అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. బడుగు బలహీన వర్గాలకు ప్రాధాన్యతనిస్తూ సామాజిక న్యాయం పాటించిన పార్టీ రాష్ట్రంలో ఏదైనా ఉంది అంటే అది మన వైఎస్సార్సీపీ ప్రభుత్వమే అని వెల్లడించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా నాలుగు జోన్లను ఏర్పాటు చేసి సామాజిక సాధికారత బస్సు యాత్ర నిర్వహిస్తున్నారని, ఇందులో భాగంగా ఈ నెల నాలుగవ తేదిన శృంగవరపుకోట నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించే బస్సు యాత్ర విజయవంతం చేయాలని పార్టీ నాయకులు, జెసీఎస్ ఇంచార్జ్‌లు, ఎంపీటీసీలు, సర్పంచులకు సూచించారు. ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు మాట్లాడుతూ సామాజిక సాధికారత బస్సు యాత్ర 4వ తేదీన మధ్యాహ్నం 3 నుండి 5 గంటల మధ్య ఎన్.కోట దేవిబొమ్మ జంక్షన్ వద్ద బహిరంగ సభ జరుగుతుందన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 77 ఏళ్లలో జరగని మేలు, సామాజిక న్యాయం ఈ వైఎస్సార్సీపీ ప్రభుత్వ పాలనలో సీఎం జగన్మోహన్ రెడ్డి సారధ్యంలో జరిగిందన్నారు. వ్యవస్థలో మార్పు, విధానాల్లో మార్పుతో పాటు గ్రామస్థాయిలో ప్రజలకు పాలన అందుతోందన్నారు. ఇక ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు జరిగిన మేలును వివరించేందుకు రాష్ట్ర మంత్రి బొత్స సత్యనారాయణ, జిల్లా ఇంచార్జ్ మంత్రి, ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు, మరో ఉప ముఖ్యమంత్రి రాజన్నదొర, మంత్రులు మేరుగు నాగార్జున, జిల్లా పార్టీ అధ్యక్షుడు, జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు విచ్చేయనున్నారని తెలిపారు. ముఖ్యంగా నియోజకవర్గంలోని సుమారు 4లక్షల మంది ప్రజల తలరాతలను మార్చిన ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని స్పష్టం చేశారు. ఈ బహిరంగ సభను పార్టీ నేతలంతా కలిసికట్టుగా జయప్రదం చేయాలని కోరారు. బస్సుయాత్ర ఏర్పాట్ల పరిశీలన, విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, మాజీ ఎమ్మెల్యే శోభ హైమావతి, పరిశీలకులు నేల అబ్బిరెడ్డి, రాష్ట్ర ఫోక్ డైరెక్టర్ వాకాడ రాంబాబు, అయిదు మండలాలకు సంబంధించిన ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, జెడ్పీటీసీలు, సర్పంచులు, ఎంపీటీసీలు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విజయనగరం ఉత్సవాలలో ధర్మవరం విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-శృంగవరపుకోట : ఈనెల 29, 30, 31 తేదీల్లో విజయనగరంలో నిర్వహించిన "విజయనగరం ఉత్సవాలు" సందర్భంగా జిల్లాలోని వివిధ పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రదర్శించిన క్రాఫ్ట్ పోటీలలో ధర్మవరం విద్యార్థులు మంచి ప్రతిభను కనబరిచినట్లు హెచ్ఎం బి.ఉమామహేశ్వరరావు గురువారం తెలిపారు. విజయనగరం ఉత్సవాలలో ధర్మవరం పాఠశాలకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థి పెద్దింటి రాజేష్, 6వ తరగతి విద్యార్థి కే.జయప్రకాష్ తయారుచేసిన క్రాఫ్ట్ కు సంభందించిన పువ్వులు, బోకేలు, దారాలతో కూడిన మ్యాట్లు, తోరణాలకు డివిజన్ స్థాయిలో నిర్వహించిన పోటీలలో మంచి ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా పాఠశాల వృత్తి విద్య శిక్షకురాలు ఎం.సూర్యకుమారి, ఈ ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులు పెద్దింటి రాజేష్, కే జయప్రకాష్ లను హెచ్ఎం బి.ఉమామహేశ్వరరావు, పాఠశాల ఉపాధ్యాయుల కార్యదర్శి వి ఈ సత్యనారాయణ, పాఠశాల ఉపాధ్యాయులు పొట్నూరు శ్రీరాములు, శివాజీ, మూర్తి (సతీష్), విద్యార్థులు అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గడపగడపకు నిధులు దుర్వినియోగం...!

సీఎం ఆశయానికి తూట్లు పొడుస్తున్న అధికార పార్టీ నాయకులు

పాలకులతో కుమ్మక్కైన అధికారులు

విశాలాంధ్ర-వేపాడ: ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంతో ప్రతి సచివాలయంలో అవసరమైన చేపట్టేందుకు నిధులు మంజూరు చేసి ఆ గ్రామంలో అవసరమైన అభివృద్ధి పనులు చేయించాలని సత్సంకల్పంతో రాష్ట్ర ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నిధులను మంజూరు చేస్తే ప్రజా అవసరాలను దృష్టిలో పెట్టుకొని సరైన పనులకు వినియోగించ కుండా వారి స్వార్థంతో స్వలాభ ప్రేక్షతో నిధులను దుర్వినియోగపరిస్తే నిధులు దుర్విని యోగం కాకుండా బాధ్యతతో మెలగాల్సిన అధికారులు పాలకులతో చేతులు కలిపి గడపగడప నిధులను దుర్వినియోగ పరిచారనడంలో సందేహం లేదు

వివరాల్లోకి వెళితే... మండలంలోని వావిలపాడు గ్రామంలో ఆర్ అండ్ బి రహదారి నుండి ప్రధాన వీదిగా పేరొందిన గొల్లపేట మీదుగా గంగయ్యలు కిరాణా షాపు వరకు గడపగడప నిధులతో రూ.4.90 లక్షలతో 150 మీటర్ల డ్రైనేజీ కాలువ ఉన్న ప్రక్కనే సిసి రోడ్డుకు ఆనుకుని మరో డ్రైనేజీ కాలువ నిర్మాణం చేపట్టినా అధికారులకు పట్టకపోవడంపై పలు అనుమానాలకు తావిస్తుంది. అదే రహదారిలో ఉన్న సీసీ రోడ్డుకు రెండవ ప్రక్క ఈ డ్రైనేజీ నిర్మించాల్సి ఉండగా గతంలో నిర్మించిన డ్రైనేజీ సిసి రోడ్డుకు దూరంగా ఉన్నదని నేపంతో వారి స్వార్థం కోసం రహదారి వెడల్పు తగ్గించి మరల అదే ప్రక్కన డ్రైనేజీ నిర్మించడం ఎంతవరకు సమంజసమో డ్రైనేజీ చేపట్టిన వారికి అలాగే అధికారులకు తెలియాలి. గ్రామంలో 80 శాతం ఇళ్లల నుండి డ్రైనేజీ నీరు ఈ ప్రధాన వీధికి లింకు రోడ్ల డ్రైనేజీ నీరు ఈ డ్రైనేజీకి చేరి గ్రామ దిగువన బంధలోకి చేరుతుంది. అదే ప్రధాన వీధిలో నాటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అప్పటి పంచాయతీ పాలకులు డ్రైనేజీ నిర్మాణం చేసి గ్రామంలో గల నీరు దిగువకు పోయేలా చేశారు. ప్రస్తుత పాలకులు స్వార్థపూరిత విధానంతో ఎవరి మేప్పు కోసమో గాని ఆ కాలువను విడిచి వీధి వెడల్పును కుదించి మరో డ్రైనేజీ నిర్మాణం చేపట్టడం గడపగడప నిధులు దుర్వినియోగపరచడమేనని గ్రామస్తులు ఆక్షేపిస్తున్నారు. ప్రస్తుత పంచాయితీ పాలకులు ఆ డ్రైనేజీలో ఏనాడు పూడిక తీయకపోవడం వలన లింకు రోడ్ల కాలువల నుండి వచ్చే పూడికతో ఆ కాలువ పూడ్చిక పోయింది. అయితే నాటి పాలకులు ప్రధాన వీధి వెడల్పు తగ్గ కూడదనే మంచి ఆలోచనతో రెండవ ప్రక్క కాలువకు సరిపడా స్థలం విడిచి సిసి రోడ్డు వేస్తే మరల గడపగడప నిధులతో సిసి రోడ్డు రెండవ ప్రక్క కాకుండా మరల డ్రైనేజీ ఉన్న వైపే డ్రైనేజీ నిర్మించడం వారి స్వలాభపేక్ష కోసమేనని గ్రామస్తులు దుమ్మెత్తి పోస్తున్నారు. ఈ డ్రైనేజీ నిర్మాణం ప్రక్కన పాత డ్రైనేజీ ఉందని తెలిసినప్పటికీ సంబంధిత అధికారులు పాలకులతో కుమ్మక్కై చూసి చూడనట్లు వ్యవహరించడం పట్ల వీరి పాత్ర ఎంతవరకు ఉందోనని అర్థమవుతుంది. ఈ నిధులు అనవసరంగా ఖర్చు చేయడమేమిటని కాగా ఉన్న వీది వెడల్పు తగ్గించుకుంటే ముందు ముందుగా అవసరమ న్నప్పుడు వీధులు వెడల్పు అయ్యే అవకాశం లేనందున ఇప్పుడు వెడల్పులు తగ్గించడం ఎందుకని గ్రామస్తులు అంటున్నారు. అలాగే ఈ నిధులు చాలాకపోతే పంచాయతీ నుండి నిధులు ఖర్చుచేసేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తుంది. అలాగే ఈ ప్రధాన వీధికి ఆనుకొని ఉన్న లింక్ రోడ్ల డ్రైనేజీ కాలువ నిర్మాణం చేపట్టిన బాగుండేదని పలువురు అంటున్నారు. ఏది ఏమైనా ప్రధాన వీధిలో వీధి వెడల్పు తగ్గడమే కాకుండా ఉన్న డ్రైనేజీని విడిచి మరో డ్రైనేజీ చేపట్టడంతో గడపగడప నిధులు దుర్వినియోగం చేయడమేనని వారి స్వార్థంతో చేసే పనుల వలన గతంలో ఖర్చు చేసిన నిధులతో పాటు ప్రస్తుతం విడుదలైన గడపగడప నిధులు కూడా వృధా కాక తప్పదని గ్రామస్తులు బహిరంగంగా విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా పంచాయతీ ఉన్నతాధికారులు స్పందించి నిధుల దుర్వినియోగంపై చర్యలు చేపట్టాలని పలువురు గ్రామస్తులు కోరుతున్నారు. లేని పక్షంలో జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని గ్రామస్తులు అంటున్నారు ఈ విషయమై ఆర్డబ్ల్యూఎస్ ఏఈ దేవిని వివరణ కోరగా...గడపగడప నిధులు ఎమ్మెల్యే మంజూరు చేశారని వారు అ నిధులు అక్కడే ఖర్చు చేస్తామని చెప్పడంతో అక్కడే డ్రైనేజీ నిర్మాణానికి కొలతల వేసి డ్రైనేజీ నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. గతంలో అదే ప్రక్క డ్రైనేజీ నిర్మాణం చేసినట్లు పంచాయతీ పాలకులు నా దృష్టికి తీసుకురాలేదని అక్కడ కాలువ పూడ్చిపోవడంతో నాకు కనిపించలేదని సమాధానం ఇచ్చారు. అలాగే పనులు ప్రారంభించక ముందే మా దృష్టికి తీసుకురావాలని ఇప్పుడు తీసుకువస్తే ప్రయోజనం లేదని ప్రస్తుతం చేపట్టిన డ్రైనేజీ పనులు పూర్తికావస్తున్నాయని నేను చేసేది లేదని మీరు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసుకొండని సమాధానం ఇచ్చారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యతా లోపాలు

ఈ పనులపై తక్షణమే విచారణ జరపాలి

టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ విజయచంద్ర

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: చెరువుల అభివృద్ధికోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అమృతసరోవర్ పథకంలో భాగంగా మున్సిపాలిటీలోని కొత్తవలస దుర్గమ్మ కోనేరు అభివృద్ధి పనులు చేపడుతున్నారని, ఈ పనుల్లో నాణ్యతలోపం కళ్ళకు కట్టినట్లుగా కన్పిస్తుందని టిడిపి పార్వతీపురం నియోజకవర్గ ఇన్చార్జ్ బోనెల విజయచంద్ర ఆరోపించారు. గురువారం కొత్తవలస దుర్గమ్మ కోనేరు అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా విజయచంద్ర మాట్లాడుతూ కోనేరు గట్టుపై నిర్మాణం చేపడుతున్న రోడ్డు కేవలం బూడిదతో కూడిన నాశిరకమైన గ్రావెల్ మాత్రమే అని, సైడు వేసిన సిమెంట్ దిమ్మలు కూడా నాణ్యతలోపమే నాణ్యమైన మెటీరియల్ కాదన్నారు. ఈ కోనేరు అభివృద్ధికోసం రూ.94లక్షల నిధులు మంజూరయ్యాయని, ఈ నిధులను దుర్వినియోగం చేయడానికి మాత్రం తూతూ మంత్రంగా అభివృద్ధి పనులు చేపడుతున్నారని ఆరోపించారు. ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనులపై తక్షణమే విచారణ జరిపించాలని ఉన్నతాధికారులను కోరతామన్నారు. టిడిపి ప్రభుత్వ హయాంలో ఎక్కడా ఎటువంటి నాణ్యతాలోపం జరగలేదన్నారు. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన అభివృద్ధి నిధులను ఈ వైకాపా ప్రభుత్వం ఏ విధంగా దుర్వినియోగం చేస్తుందని ప్రశ్నించారు. ఈ అభివృద్ధి పనులకు ఖర్చు పెట్టిన ప్రతీ రూపాయికి లెక్క చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఈ విషయంపై మేము ఎంతవరకైనా వెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిడిపి కో ఆర్డినేటర్ బార్నాల సీతారాం, ఐటిడిపి అరకు పార్లమెంటు అధ్యక్షులు కోరాడ నారాయణరావు, టిడిపి నాయకులు గొట్టాపు వెంకటనాయుడు, పోలా సత్యనారాయణ, జి.భానుప్రసాద్, కోలా మధుసూదనరావు, బలగ మధుసూదనరావు పాల్గొన్నారు.

ప్రైవేట్ ఆసుపత్రుల్లో నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలి

డిఐఒ డా॥ జగన్మోహనరావు

విశాలాంధ్ర-బెలగాం: వైద్యారోగ్యశాఖ సూచించిన నిబంధనలను ప్రైవేట్ ఆసుపత్రుల్లో కచ్చితంగా అమలు చేయాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి (డిఐఒ) డాక్టర్ టి. జగన్మోహనరావు అన్నారు. ఈ మేరకు ఆయన తన వైద్య బృందంతో పట్టణంలో శ్రీ సాయిగంగ, సాయిసంధ్య ఫిజియథెరపీ, శ్రీకృష్ణా నర్సింగ్ హెూమ్ ఆసుపత్రులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. నిబంధనలు ఏ మేరకు ఆసుపత్రిలో అమలు జరుగుచున్నవో పరిశీలించారు. ఆసుపత్రిలో నమోదు అవుతున్న ఔట్ పేషెంట్, ఇన్ పేషంట్ రోగుల రికార్డులు, వారికి అందజేస్తున్న చికిత్స పరిశీలించారు. ల్యాబ్, పరికరాలు నిర్వహిస్తున్న పరీక్షలు, రుసుము(ఫీజు) వివరాలు రికార్డులో తనిఖీ చేసి వివరాలు స్పష్టంగా ఉండాలన్నారు. రోగులు వేచి యుండు ప్రదేశం, వాటి నిర్వహణ పరిశీలించారు. ఆసుపత్రి రెన్యువల్ గడువు తేదీలను పరిశీలించారు. ఆసుపత్రిలో వ్యర్థాలను బయోమెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ పక్కాగా నిర్వహించి తొలగించాలన్నారు. ఆరోగ్య సూచనలు తెలియజేసే పోస్టర్స్ ఉండాలన్నారు. ఫైర్ సేఫ్టీ పరికరాలు సరైన స్థలంలో అందుబాటులో ఉంచాలన్నారు. టాయిలెట్ల నిర్వహణ పరిశీలించారు. రిజిస్ట్రేషన్ పేరును ఆసుపత్రి పేరుతో సరిచూసారు. మలేరియా, డెంగ్యూ మొదలగు నోటిఫైడ్ వ్యాదులు గుర్తిస్తే నిర్దేశించిన పోర్టల్ లో ఆన్లైన్ నమోదు చేయాలన్నారు. ఆసుపత్రి ఆవరణలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందిని ఆదేశించారు. ఆయన వెంట డిప్యూటీ డెమో వై. యోగీశ్వరరెడ్డి, సూపర్ వైజర్ జయగౌడ్ తదితరులు ఉన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షను సద్వినియోగం చేసుకోవాలి : వైకాపా జిల్లా కార్యవర్గ సభ్యులు

విశాలాంధ్ర -గుర్ల: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని వైకాపా జిల్లా కార్యవర్గ సభ్యులు పొట్నూరు సన్యాసి నాయుడు, జడ్పిటిసి శీర అప్పలనాయుడు, పశుసంవర్ధక చైర్మన్ బెల్లాన బంగారునాయుడు అన్నారు. మండలంలో దమరసింగి లో గురువారం సురక్ష కార్యక్రమాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు సైతం నాణ్యతతో కూడిన వైద్యాన్ని అందించాలని ఉద్దేశంతో ప్రభుత్వం ఈ శిబిరాలను ఏర్పాటు చేసిందన్నారు. ప్రతి వ్యక్తి సంపూర్ణ ఆరోగ్యంతో ఉండేందుకు చూసుకోవాలన్నారు. పలువురు వృద్ధులకు కళ్లద్దాలను అందజేశారు. వివిధ వ్యాధితో బాధపడుతున్న వారికి అవసరమైన మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జమ్ము స్వామినాయుడు, గ్రామ సర్పంచ్ మీసాల కళ్యాణి, ప్రసాద్, మండల వైద్య అధికారి డాక్టర్ షర్మిల, మండల పంచాయతీ విస్తరణ అధికారి గాయత్రి, మండల విద్యాశాఖ అధికారి భానుప్రకాష్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు విడుదల శుభ సూచికం : మాజీ మంత్రి శత్రుచర్ల

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బెయిల్ పై విడుదల అవ్వడం పార్టీకి, పార్టీ నాయకులకు, ప్రజలకు అభిమానులకు శుభ సూచికమే అని మాజీ మంత్రి శత్రుచర్ల విజయ రామరాజు అన్నారు. బుధవారం పార్వతీపురం పట్టణంలోని ఆయన స్వగృహములో మాట్లాడుతూ చంద్రబాబు నాయుడుని అక్రమంగా నిర ఆధారపూరితంగా ఉద్దేశ పూర్వకముగా స్కిల్ డెవలప్మెంట్ కేసులో అరెస్ట్ చేసిన విషయం ప్రజలు గమనిస్తున్నారన్నారు. ప్రస్తుత ప్రభుత్వం అభివృద్ధిని గాలికి వదిలేసి ప్రజలను మభ్యపెడుతూ అధికార పార్టీ చేస్తున్న చట్ట వ్యతిరేక పనులపై ప్రశ్నిస్తున్న వారిపై పోలీస్ కేసులు అక్రమంగా బనాయించడమే లక్ష్యంగా పెట్టుకుందని ఆరోపించారు. రానున్న ఎన్నికల్లో చంద్రబాబు నాయుడును, తెలుగుదేశం పార్టీ ని ఎదుర్కొనే సత్తా లేకనే టిడిపి అధినేత పైన కార్యకర్తల పైన అక్రమ కేసులు బనాయించడమే లక్ష్యంగా వైకాపా పార్టీ ప్రవర్తిస్తుందన్నారు. ఉమ్మడి విజయనగరం జిల్లాలో అభివృద్ధి విషయానికి వస్తే ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారయ్యిందన్నారు. నాటి ముఖ్యమంత్రి దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆసియాలోనే మొట్టమొదటిగా జంఝావతి వద్ద రబ్బరు డ్యామ్ నిర్మించి రైతులకు సాగునీరు అందించే దిశగా ప్రయత్నాలు చేశారని నాటి నుంచి నేటి వరకు జంఝావతి ద్వారా రైతులకు సాగునీరు అందించే విషయం కలగా మారిందని ప్రస్తుత ప్రభుత్వం రైతుల పట్ల ఏమేరా పని చేస్తుందో ఇది ఒక ఉదాహరణగా చెప్పుకోవచ్చన్నారు. ఈ విషయాలను ప్రజలు గమనిస్తున్నారని రానున్న ఎన్నికలలో అధికార పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందన్నారు. చంద్రబాబునాయుడు కు, తెలుగుదేశం పార్టీకి న్యాయ వ్యవస్థపై పూర్తి విశ్వాసం ఉందని నిర్దోషిగా బయటకు వచ్చి మరలా ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రిగా పాలన కొనసాగించడం తధ్యమని హితవు పలికారు. ఈయనతోపాటు నీటిపారుదల శాఖ రాష్ట్ర మాజీ డైరెక్టర్ మజ్జి కృష్ణమోహన్ ఉన్నారు.

అంగన్‌వాడీల ద్వారా సక్రమంగా పౌష్టికాహారం అందించాలి

విశాలాంధ్ర-నెల్లిమర్ల: అంగన్‌వాడీల ద్వారా సక్రమంగా పౌష్టికాహారం అందించాలని కమిషనర్ పి బాలాజీ ప్రసాద్ సూచించారు. నెల్లిమర్ల నగరపంచాయతీ పరిధి అగురువీధి సచివాలయాన్ని గురువారం కమిషనర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పిల్లలు హాజరు పట్టీ, బాలామృతం, వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ కిట్లను పరిశీలించారు. కార్యక్రమంలో ఏఎన్ఎం ధనలక్ష్మి, మహిళ కార్యదర్శి కిరణ్మయి, అంగనవాడీలు తదితరులు పాల్గొన్నారు.

ఎర్రన్నాయుడుకు ఘన నివాళులు

విశాలాంధ్ర-పార్వతీపురం: శ్రీకాకుళం మాజీ పార్లమెంటు సభ్యులు, తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు,సీనియర్ నాయకులు, మాజీకేంద్రమంత్రి కింజరాపు యర్రన్నాయుడు వర్ధంతి సందర్భంగా గురువారం పార్వతీపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు. ఆయనచేసిన సేవలను నేతలంతా కొనియాడారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్, నియోజకవర్గ ఇన్చార్జి బోనెల విజయ్ చంద్ర,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఫైలేరియా రహిత గ్రామంగా తీర్చిదిద్దాలి

విశాలాంధ్ర -నెల్లిమర్ల: ఒమ్మిని ఫైలేరియా రహిత గ్రామంగా మార్చాలని వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి అంబల్ల శ్రీరాములు నాయుడు కోరారు. నెల్లిమర్ల మండలం ఒమ్మిలో గురువారం ఫైలేరి యాపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఫార్మాస్యూటికల్ కంపెనీ ప్రతినిధులు నాగానే సేన్, నిషికవాసేన్, సతివాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు సాయిరాం, సాయినందిని కార్యక్రమంలో పాల్గొని ఫైలేరియాపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఒమ్మి గ్రామాన్ని ఫైలేరియా రహిత గ్రామంగా తీర్చదిద్దాలని శ్రీరాములు నాయుడు కోరారు. కార్యక్రమంలో సతివాడ సర్పంచి రేవళ్ల శ్రీనివాసరావు, ఎంపీటీసి రెడ్డి సత్యనారాయణ పాల్గొన్నారు.

రైలు ప్రమాదంలో క్షతగాత్రులకు టీడీపీ నేతల పరామర్శ

విశాలాంధ్ర -జామి: శృంగ వరపుకోట నియోజక వర్గ తెలుగుదేశం యువ నేత,టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొంప క్రిష్ణ గురువారం కంట కాపల్లి - అలమండ దగ్గర జరిగిన ఘోర రైలు ప్రమాదం బాధితులను పరామర్శించడం జరిగింది.మండలంలోని గొడుకొమ్ము గ్రామానికి చెందిన కంచుబారిక రవి ప్రమాదంలో మరణించడం జరిగింది.ఈ విషయం తెలుసుకున్న గొంప క్రిష్ణ వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం గొంప క్రిష్ణ వారి కుటుంబానికి రూ.5000, జామిమాజీ సర్పంచ్ ఇప్పాక వెంకట త్రివేణి రూ.5000 ఆర్థిక సహాయం అందజేశారు. మీకు ఎటువంటి కష్టం వచ్చిన మీ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. అలాగే గొడుకొమ్ము గ్రామానికి చెందిన నల్లా కుమారికి ప్రమాదంలో తీవ్ర గాయాలు అయ్యాయి. వారికీ గొంప క్రిష్ణ రూ.3,000 అర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు లగుడు రవికుమార్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు రెడ్డి పైడిబాబు, విశాఖ పార్లమెంట్ ఉపాధ్యక్షులు రాయవరపు చంద్రశేఖర్, జామి మాజీ సర్పంచ్ ఇప్పాక వెంకట త్రివేణి ,తెలుగు యువత మండల అధ్యక్షుడు రాయవరపు శంకర్ పాల్గొన్నారు.

కాంస్య పతక విజేతకు సన్మానం

విశాలాంధ్ర-కొత్తవలస: మండలకేంద్రానికి చెందిన ములపర్తి ప్రకాష్ రావు అంతర్జాతీయ తైక్వాండో పోటీల్లో భారత్ తరపున కాంస్య పతకం సాదించినందుకు ఆయనను గురువారం సన్మానించారు. అక్టోబర్ 16నుండి 23 వరుకు బంగ్లాదేశ్ లో జరిగిన అంతర్జాతీయ తైక్వాండో పోటీల్లో ప్రకాష్ రష్యా, నెదర్లాండ్, బంగ్లాదేశ్, నేపాల్, లండన్, దక్షిణ కొరియా, శ్రీలంక, ఆఫ్ఘనిస్తాన్, మలేషియా వంటి దేశాలతో పోటీపడి కాంస్య పతకం సాధించారు. ఈయనను గురుదేవా చారిటబుల్ ట్రస్టు అధినేత రాపర్తి జగదీష్ బాబు సన్మానించారు. మరిన్ని పతకాలు సాదించి దేశానికి, రాష్ట్రానికి, మన ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

ప్రజల ఆరోగ్యం పట్ల ముఖ్యమంత్రి చూపుతున్న శ్రద్ధ అభినందనీయం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ప్రజల ఆరోగ్యం పట్ల ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చూపుతున్న శ్రద్ధ అభినందనీయమని 13వ డివిజన్ కార్పొరేటర్ రేవతి దేవి అన్నారు. గురువారం కొత్తపేట కుమ్మరి వీధి వద్దనున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలు గురించి ఆరా తీశారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. పౌష్టికాహారం విలువలను వివరించే విధంగా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం పట్ల ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చూపుతున్న శ్రద్ధ మరువరానిదని అన్నారు.. వైద్యుల పర్యవేక్షణలో ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు చెప్పా.రు ఇతర దీర్ఘకాల రోగాలను గుర్తించి అవసరమైన మెరుగైన వైద్యం కోసం సిఫార్సు చేయనున్నట్లు చెప్పారు. స్థానిక వైసిపి నాయకులు రామకృష్ణ మాట్లాడుతూ తమ డివిజన్ పరిధిలో జరుగుతున్న ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొని ఆరోగ్య వివరాలను తెలుసుకున్నారని చెప్పారు. ప్రజలకు మరిన్ని సేవలు అందించేందుకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరగడం ఆనందంగా ఉందన్నారు. ప్రజల ఆరోగ్యం పట్ల, ప్రజా సంక్షేమం పట్ల దేశంలో ఎక్కడా లేనివిధంగ సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపుతున్నారని అన్నారు. కార్యక్రమంలో కమిషనర్ ఆర్ శ్రీ రాముల నాయుడు, సహాయ కమిషనర్ ప్రసాదరావు పాల్గొన్నారు.

పదో తరగతిలో మంచి ఫలితాలు సాధించాలి

విశాలాంధ్ర -పార్వతీపురం టౌన్/బెలగాం : పదవ తరగతి పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించా లని ఐటిడిఎ ప్రోజెక్టు అధికారి సి. విష్ణుచరణ్ తెలిపారు. గురువారం జియ్యమ్మవలస గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర వసతిగృ హాన్ని తనిఖీచేసారు. విద్యార్థుల నోట్ బుక్స్ పరిశీలించి పదవ తరగతి పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించాలని, శతశాతం ఉత్తీర్ణతతో పాటు ప్రతి ఒక్కరు 80శాతం మార్కులు సాధించాలని తెలిపారు. వసతిగృహంలో వంటగది, మరుగుదొడ్లు తనిఖీచేసి, విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని, వసతిగృహాన్ని పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన తనిఖీచేసారు. ఆరోగ్యకేంద్రంలో సిబ్బంది హాజరు, అవుట్ పేషంటు విభాగం, మందులు తనిఖీచేసారు. ఆసుపత్రిలో అందుతున్న సేవల గూర్చి రోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో హాస్టలు సిబ్బంది, వైద్యాధికారులు పాల్గొన్నారు.

వాటర్ నమోదు పై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-కొత్తవలస: స్థానిక తుమ్మికాపల్లిలో గల వాగ్దేవి విద్యాసంస్థలో కొత్తవలస తహసీల్దార్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ శ్రీనివాసరావు మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన యువత ప్రతి ఒక్కరు కూడా వాటర్ గా నమోదు చేసుకోవడానికి ఇది ఒక మంచి అవకాశం అని తెలియజేశారు. ఓటు అనే ఆయుధం ద్వారా సమర్థవం తమైన వ్యక్తిని చట్టసభలకు పంపవచ్చు అని పేర్కొన్నారు. కార్యక్రమంలో వాగ్దేవి విద్యాసంస్థల అధినేత కె.మహేశ్వరరావు, డిప్యూటీ తహశీల్దార్ అప్పారావు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

దళితుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

తహసిల్దార్ కు వినతిపత్రం

విశాలాంధ్ర-వేపాడ: మండలంలోనీ బొద్దాం గ్రామానికి చెందిన దళితుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని మాల మహానాడు రాష్ట్ర కమిటీ ఉత్తరాంధ్ర అధ్యక్షుడు గొల్ల ఈశ్వరరావు ఆధ్వర్యంలో తహసిల్దార్ కే.ప్రసన్నకుమార్కు గురువారం తన కార్యాలయంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మాల మహానాడు ఉత్తరాంధ్ర అధ్యక్షులు గొల్ల ఈశ్వరరావు మాట్లాడుతూ బొద్దాం గ్రామంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హులైనప్పటికీ దళితులకు సంక్షేమ పథకాలు అందించకపోవడం దారుణం అన్నారు. ఇల్లు లేనివారికి ఇల్లు ఇవ్వాలని, గ్రామంలో దళిత కుటుంబాలకు 15 మందికి ఇళ్ళు స్థలాలు ఇప్పించాలనీ గ్రామంలో అధికార పార్టీ నాయకుల అండదండలతో ప్రభుత్వ అధికారులను తప్పుదోవపట్టించి వారి స్వార్థ రాజకీయాలకు స్వలాభపేక్షతో ఇల్లు స్థలాలతో పాటు ఇల్లులు ఉన్న వారికి జగనన్న లేఅవుట్‌లో ఇల్లు స్థలాల పట్టాలు ఇప్పించేందుకు సన్నాహాలు చేస్తున్నారని,ఆ విషయంపై మండల తహసిల్దారు తక్షణమే చొరవ చూపి పూర్తిగా విచారణ జరిపి అర్హులైన బొద్దాం దళితులకు ఇల్లు స్థలాలు ఇప్పించలని కోరారు. అలాగే గతంలో కూడా ఇదే విషయమై తమరికి ఫిర్యాదు చేయడం జరిగిందని మరో మరో గుర్తు చేశారు.ఫిర్యాదుపై స్పందించిన తహసీల్దారు తక్షణమే విచారణ జరిపి ఇల్లు స్థలాలు లేనివారికి ఇల్లు స్థలాలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.అలాగే ఎస్సీ కాలనీకి స్మశానవాటిక సర్వే చేసి తగు న్యాయం చేస్తానని తాసిల్దార్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధి మాదాస చారేంద్ర, మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పతివాడ నాగభూషణం,మాల మహానాడు ఉత్తరాంధ్ర అధ్యక్షుడు గొల్ల ఈశ్వరరావు,ఉత్తరాంధ్ర ఉపాధ్యక్షులు బొత్స దేముడు బాబు, మాల మహానాడు ఉత్తరాంధ్ర నాయకుడు ఎల్ల బలరామ్,కాకర సతీష్,బొద్దాం ఎస్సీ కాలనీ మహిళలు బొద్దాం గ్రామ మాలమహానాడు కమిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష అందరికీ రక్షా

మండల పరిషత్ అధ్యక్షులు రెడ్డి సన్యాసినాయుడు

విశాలాంధ్ర-మెంటాడ : ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పేద ప్రజల ఆరోగ్య స్థితిగతులను గుర్తించి వారందరికీ సరైన వైద్యము అందించాలని దృఢ సంకల్పంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రవేశపెట్టబడిందని మండల పరిషత్ అధ్యక్షులు రెడ్డి సన్యాసినాయుడు అన్నారు మండలంలోని కుంటినవలస గ్రామంలో మండల ప్రాదేశి సభ్యులు రావాడ సూర్యారావు అధ్యక్షతన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమం ఉద్దేశించి మండల పార్టీ అధ్యక్షులు రాయపల్లి రామారావు మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష అందరికీ రక్షగా మారుతూ వస్తుందని ధనిక పేద తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరు ఈ శిబిరంలో పాల్గొని వైద్య సహాయం పొందాలని ఆ దిశగా వైద్య సేవలు అందిస్తూ రోగులకు భరోసా కల్పించడం జరుగుతుందని అన్నారుదీర్ఘకాలంగా వ్యాధితో బాధపడుతున్న ప్రజలకు ఈ శిబిరాలు ఎంతగానో దోహదపడతాయని ఇక్కడ వైద్యం పొందిన తరువాత మెరుగైన వైద్యం కొరకు జిల్లా కేంద్ర ఆసుపత్రులకు తరలించడం జరుగుతుందని ఎలాంటి రుసుము చెల్లించ అవసరం లేదని వైస్ ఎంపీపీ సారిక ఈశ్వరరావు తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి ఎస్ భాస్కరరావు డి.యం. హెచ్.ఓ పాల్గొని శిబిరం ద్వారా రోగులకు అందిస్తున్న వైస్సార్ గురించి ఆరా తీశారు జిల్లా నుండి 4500 మంది కంటి ఆపరేషన్ల కొరకు ఎంపిక కాబడ్డారని వీరికి వైద్య సేవలు సకాలంలో పూర్తి చేయగలమని రోగులకు రానుపోను ప్రయాణ ఖర్చులు కూడా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు వైద్య సేవలను అందించిన జగన్ మోహన్ రెడ్డికి ప్రతి ఒక్కరూ రుణపడి ఉండాలని పౌష్టికాహారం కూడా అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారి బాలుకు బాధితులకు అందించడం జరుగుతుందని జడ్పిటిసి ప్రతినిధి లెంక రత్నాకర్ అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పేదిరెడ్ల రమేష్ నాయుడు వైస్ ఎంపీపీ సారికి ఈశ్వరరావు ఎంపీడీవో త్రివిక్రమరావు సచివాలయాల కన్వీనర్లు కనిమేరకు త్రినాథ్ కోరిక రెడ్డి అరుణ కోరిపల్లి లక్ష్మణరావు వైద్యధికారులు షేక్ జిలాన్ భాష లోకప్రియ ప్రమీల రాజేష్ ఎల్ ఎల్ ఎన్ మూర్తి పార్టీ సీనియర్ నాయకులు పెదిరెడ్ల సూర్యనారాయణ రావాడసూర్యారావు ఏంద్రాపు సత్యనారాయణ వైకుంఠం సత్యనారాయణ సిడిపిఓ నాగమణి కార్యదర్శులుతో పాటు సచివాలయ సిబ్బంది వైద్య సిబ్బంది అంగన్వాడి సిబ్బంది వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

దరన్ రైల్వే డిస్ట్రిక్ట్ ర్యాలీలో సోంపురం జెడ్పి పాఠశాల స్కౌటు యూనిట్ విద్యార్థులు

పాఠశాల హెచ్.ఎం. బిపిఏ రాజు

విశాలాంధ్ర-వేపాడ: అక్టోబర్ 30 నుండి ఈనెల 1వ తేదీ వరకు విజయవాడలో జరిగిన సదరన్ రైల్వే డిస్టిక్ ర్యాలీలో సోంపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన సేవాశ్రీ స్కౌటు యూనిట్ విద్యార్థులు ఎన్. లోకేష్, ఎస్.యశ్వంత్, ఎన్.లక్ష్మణ,ఆర్. ఎర్నాయుడు పాల్గొన్నారని అడ్వాన్స్ స్కౌటు మాస్టర్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి.పి.ఎ.రాజు తెలిపారు. ఈ ర్యాలీలో ఆంధ్ర ప్రదేశ్ లో అన్ని జిల్లాల నుండి 600 మందికిపైగా విద్యార్థుల పాల్గొన్నారన్నారు.ఈ కార్యక్రమం లో విజయనగరం జిల్లా భారత్ స్కౌట్ అండ్ గైడ్స్ తరపున10 మంది విద్యార్థులు స్కౌట్స్ లో పాల్గొనగా సోంపురం జడ్పీ పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు ఎంపికయ్యారన్నారు.మూడు రోజుల పాటు వీరు జిల్లా స్థాయిలో నేర్చిన కవాతు, ప్రథమ చికిత్స, పయనీరింగ్, వైల్డ్ కుకింగ్,నాట్స్ తదితర అంశాలు ప్రదర్శించారు.వీరికి గైడ్గా వి.నాగేశ్వ రరావు వ్యవహరించారు. వైల్డ్ కుకింగ్ అనే అంశంలో విద్యార్థులకు వచ్చిన బహుమతితో పాటూ సర్టిఫికేట్స్ మెమెంటో తో తిరిగి వచ్చిన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, తల్లిదండ్రులు భినందించారు.

పోక్సో కేసులో నిందితుడికి 3 సం.లు జైలు

రూ.1500/- జరిమాన : ఎస్పీ దీపిక

విశాలాంధ్ర-విజయనగరం: విజయనగరం 2వ పట్టణ పోలీసు స్టేషనులో 2018 సంవత్సరంలో నమోదైన పోక్సో కేసులో నిందితుడైన విజయనగరం పట్టణం లంకాపట్నంకు చెందిన పొడుగు అరవింద్ అలియాస్ హరి (వయస్సు 22 సం.లు)కు 3 సం.లు జైలు, రూ.1500/-లు జరిమానా విధిస్తూ ప్రత్యేక పోక్సో న్యాయస్థానం శిక్ష విధిస్తూనవంబరు 2న తీర్పు వెల్లడించిందని జిల్లా ఎస్పీ ఎం.దీపిక తెలిపారు.నిందితుడు పొడుగు అరవింద్ అలియాస్ హరి (22 సం?లు) మైనరు బాలికపై లైంగిక నేరంకు పాల్పడడంతో విజయనగరం 2వ పట్టణ పోలీసు స్టేషనులో పోక్సో చట్టం యొక్క ప్రకారం అప్పటి ఎస్ఐ వి. అశోక్ కుమార్ కేసు నమోదు చేసారు. అనంతరం, ఎస్ఐ అశోక్ కుమార్ దర్యాప్తు పూర్తి చేసి, నిందితుడిని అరెస్టు చేసి, న్యాయ స్థానంలో అభియోగ పత్రం దాఖలు చేసారన్నారు. ఈ కేసును ప్రాధాన్యత కేసుల జాబితాలో చేర్చి, ప్రాసిక్యూషను త్వరితగతిన పూర్తి చేసి నిందితుడికి శిక్షపడే విధంగా చర్యలు చేపట్టామన్నారు. నిందితుడు పొడుగు అరవింద్ అలియాస్ హరిపై నేరం రుజువుకావడంతో స్పెషల్ జడ్జి ఫర్ పోక్సో కోర్టు జడ్జి కె. నాగమణి నిందితుడికి 3 సం.లు సాధారణ జైలు శిక్ష, రూ.1500/- జరిమాన విధిస్తూ తీర్పు వెల్లడించారని జిల్లా ఎస్పీ ఎం. దీపిక తెలిపారు. ఈ కేసులో పోలీసువారి తరుపున స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటరు మావూరి శంకరరావు వాదనలు వినిపించగా, 2వ పట్టణ కోర్టు కానిస్టేబులు డి.రాధిక సాక్షులను సకాలంలో కోర్టులో హాజరుపర్చారన్నారు. పోక్సో కేసులో త్వరితగతిన నిందితుడికి శిక్ష పడే విధంగా వ్యవహరించిన దర్యాప్తు అధికారులు, ప్రాసిక్యూషన్ అధికారులను జిల్లా ఎస్పీ ఎం. దీపిక అభినందించారు.

సిరిమాను జాతర నిర్వహణలో డిప్యూటీ స్పీకర్ కోలగట్లది కీలకపాత్ర

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ఉత్తరాంధ్రల ఆరాధ్య దైవం శ్రీ పైడితల్లి అమ్మవారి సిరిమాను జాతర మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించడంలో కీలక పాత్ర పోషించిన డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి మరోసారి నిత్యకృషీవలుడిగా రుజువు చేసుకున్నారని జిల్లా పౌర వేదిక అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి కొనియాడారు. ఈరోజు సాయంత్రం ఆచంట గార్డెన్లో కోలగట్లను ఉచిత రీతిన సత్కరించారు. పూలమాలలు వేసి, శాలువలతో సన్మానించారు. ఈ సందర్భంగా బీశెట్టి బాబ్జి మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ సంవత్సరం పైడిమాంబ జాతర మరియు విజయనగర ఉత్సవాలు అత్యంత ఘనంగా జరిగాయన్నారు. ఇందుకు ముఖ్య కారణంగా స్థానిక శాసనసభ్యులు, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి కృషి ఫలితమేనని కొనియాడారు. సిరిమాను జాతరకు వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసే భక్తులకు నగరం మరింత ఆకర్షణీయంగా కనిపించేందుకు అవసరమైన అన్ని చర్యలను తీసుకున్నారని అన్నారు. ప్రధాన జంక్షన్లు అద్భుతంగా తీర్చిదిద్దారని అభినందించారు. ఎన్నో ఏళ్లుగా నిర్లక్ష్యానికి గురైన ఆచంట గార్డెన్ ను సుందరంగా తీర్చిదిద్దిన ఘనత కోలగట్ల కే దక్కుతుందని అన్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా సిరిమాను జాతర దిగ్విజయం గా సాగిందని ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ ఎస్ వి వి రాజేష్, కార్పొరేటర్ కంటు భక్త తవిటిరాజు, జిల్లా పౌర వేదిక కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీలక్ష్మినరసింహస్వామి ఆలయంలో ముడుపుల పూజలకు భక్తులరద్దీ

విశాలాంధ్ర -సీతానగరం: మండల కేంద్రంలోని సువర్ణముఖినదీ ప్రక్కనగల శ్రీలక్ష్మినరసింహ స్వామి ఆలయంలో గురువారం జరిగిన ముడుపుల పూజలకు పెద్దఎత్తున భక్తులు వివిధ ప్రాంతాలనుంచి తరలి రావడంలో ఆలయప్రాంగణం కిటకిట లాడింది.భక్తులు ఉపవాసాలుతో వచ్చి భక్తి శ్రద్ధలతో పూజలునిర్వహించారు. శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో తెల్లవారుజాము నుండి రాత్రివరకు శ్రీలక్ష్మీ నరసింహ స్వామివారికి ఆలయఅర్చకులు పీసపాటిశ్రీనివాసాచార్యులు, రామానుజా చార్యులతో పాటు, మురారీ ఆధ్వర్యంలో ఈపూజలను నిర్వహించారు. ప్రతీగురు వారం శ్రీలక్ష్మీ నరసింహస్వామీదేవాలయంలోజరుగుతున్న ముడుపుల పూజలకు వారంవారం భక్తులు పెద్ద ఎత్తున తరలిరావడంతో అర్చకులు బ్యాచుల వారీగా పూజలు చేస్తున్నారు. పెద్దఎత్తున వివిధ ప్రాంతాలనుండి భక్తులు విచ్చేసి భక్తిశ్రద్ధలతో, ఉపవాసాలతో పూజలు చేస్తున్నారు. భక్తులు తీసుకొని వస్తున్న పూలదండలు, పూలతో స్వామి వారి అలంకరించిన తీరు అద్భుతంమని చెప్పవచ్చు.మరోప్రక్క స్వాములు మాలాధారణ ధరించడంవల్ల ఆలయాల్లో,గ్రామాల్లో స్వాముల శరణఘోషతో అయ్యప్పస్వామి నామస్మరణతో ఆధ్యాత్మికత సందడి నెలకొనడం గమనార్హం. ముడుపులు పూజలు పూర్తయ్యాక ప్రసాదాలు స్వీకరించి అలయప్రాంగణంలోని శ్రీ వేణుగోపాలస్వామి వారిని దర్శించుకొని తరలి వెళ్తున్నారు.గురువారం శ్రీలక్ష్మినరసింహ స్వామివారికి సుమారు రెండుతులాల బంగారు బొట్టులను, బంగారుయజ్ఞోపవీతంలను కొంతమంది భక్తులైన దాతలు అందజేసారని అర్చకులు శ్రీనివాసాచార్యులు తెలిపారు.

చెరువు అభివృద్ధి పనుల్లో నాణ్యతా లోపం

విశాలాంధ్ర-బెలగాం : చెరువుల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అమృత సరోవర్ పథకంలో భాగంగా పార్వతీపురం పట్టణం కొత్తవలస దుర్గమ్మ కోనేరు అభివృద్ధి పనులు చేపడుతున్నారని, ఈ పనుల్లో నాణ్యతలోపం కన్పిస్తుందని టిడిపి పార్వతీపురం నియోజకవర్గ ఇంన్ఛార్జ్ బోనెల విజయచంద్ర ఆరోపించారు. గురువారం కొత్తవలస దుర్గమ్మ కోనేరు అభివృద్ధి పనులను ఆయనతో పాటు టిడిపి నాయకులు, కౌన్సిల్ సభ్యులు, కార్యకర్తలు పరిశీలించారు. ఈ సందర్భంగా విజయచంద్ర మాట్లాడుతూ కోనేరు గట్టుపై నిర్మాణం చేపడుతున్న రోడ్డు కేవలం బూడిదతో కూడిన నాశిరకమైన గ్రావెల్ మాత్రమే అని, సైడు వేసిన సిమెంట్ దిమ్మలు కూడా నాణ్యతాలోపం, నాణ్యమైన మెటీరియల్ కాదన్నారు. ఈ కోనేరు అభివృద్ధికోసం రూ.94లక్షల నిధులు మంజూరయ్యాయని, ఈ నిధులను దుర్వినియోగం చేయడానికి మాత్రం తూతూ మంత్రంగా అభివృద్ధి పనులు చేపడుతున్నారని ఆరోపించారు. ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనులపై తక్షణమే విచారణ జరిపించాలని ఉన్నతాధికారులను కోరతామన్నారు. మున్సిపల్ కమిషనర్ ను కూడా సంప్రదించడం జరుగుతుందన్నారు. టిడిపి ప్రభుత్వ హయాంలో ఎక్కడా ఎటువంటి నాణ్యతా లోపం జరగలేదన్నారు. క్వాలిటీ అంటేనే టిడిపి ప్రభుత్వమని, వైకాపా ప్రభుత్వ హయాంలో ఎక్కడా నాణ్యతతో కూడిన పనులు జరగడం లేదన్నారు. వైకాపా ప్రభుత్వం కేవలం ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేయడానికే చూస్తుందే తప్ప అభివృద్ధి చేయడానికి కాదని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన అభివృద్ధి నిధులను ఈ వైకాపా ప్రభుత్వం ఏ విధంగా దుర్వినియోగం చేస్తుందని ప్రశ్నించారు. ఈ అభివృద్ధి పనులకు ఖర్చు పెట్టిన ప్రతీ రూపాయికి లెక్క చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఈ విషయంపై మేము ఎంతవరకైనా వెళ్తామన్నారు. ఆయనతో పాటు ఐటిడిపి కోఆర్డినేటర్ బార్నాల సీతారాం, ఐటిడిపి అరకు పార్లమెంటు అధ్యక్షులు కోరాడ నారాయణరావు, టిడిపి నాయకులు గొట్టాపు వెంకటనాయుడు, పోలా సత్యనారాయణ (పిఎస్ఎన్), జి. భానుప్రసాద్, కోలా మధుసూదనరావు, బలగ మధుసూదనరావు తదితరులు పాల్గొన్నారు.

అఖిల భారత డ్వాక్రా బజార్ కు అనూహ్య స్పందన

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : మన రాష్ట్రంలో ఉన్న మహిళలతోపాటు ఇతర రాష్ట్రాల్లో ఉన్న గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో స్వయం సహాయక సంఘాలు మరియు సభ్యులు తయారుచేసిన ఉత్పత్తులకు మార్కెటింగ్ మరియు బ్రాండింగ్ కల్పించాలనే ఉద్దేశ్యంతో తే 28.10.2023 దీన విజయనగరం అంబేద్కర్ జంక్షన్ (బాలాజీ జంక్షన్) ట్యాంక్ బండ్ రోడ్లో జాతీయస్థాయి ఎస్ఎఆర్ఎఎస్ అఖిల భారత డ్వాక్రా బజార్ ఏర్పాటు చేయడం జరిగింది. ఎస్ఇఆర్పి -డీఆర్డీఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అఖిల భారత డ్వాక్రా బజార్ కు అనూహ్య స్పందన లభిస్తుంది. దేశం నలుమూలల నుంచి 300 మందికి పైగా మహిళలు తమ ఉత్పత్తులను ప్రదర్శనలో అమ్మకాలకు ఉంచారు. వీటి ధరలు కూడా నామమాత్రంగా ఉండడంతో కొనుగోలుదారులు ఆసక్తి చూపుతున్నారు. ఈ డ్వాక్రా బజార్లో ముచ్చటగొలిపే అలంకరణలు, అదుర్స్ అనిపించే కలంకారీ, కాటన్ చీరలు, చేనేత మరియు ఖాదీ వస్త్రాలు, చెక్కబొమ్మలు, అలంకార వస్తువులు, జూట్ బ్యాగులు, నోరూరించే తినుబండారాలు, ఔషధాలు, సుగంధాలు మొదలగు సకల ఉత్పత్తులకు అఖిల భారత డ్వాక్రా బజార్ కు వేదిక అయ్యింది మన విజయనగరం ట్యాంక్ బండ్ రోడ్. ఈ డ్వాక్రా బజార్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరప్రదేశ్, బీహార్, ఉత్తరాఖండ్, కేరళతో పాటు 15 రాష్ట్రాల నుంచి 250 కి పైగా స్టాల్స్ ఏర్పాటు చెయ్యడం జరిగింది. దేశంలో మహిళలు రూపొందించిన వస్తువులు ఇక్కడ కొలువుదీరాయి. మహిళలను ఆకట్టుకొనే ఎన్నో నాణ్యమైన వస్తువులు అందుబాటులో ఉన్నాయి. 28 వ తేదీన ప్రారంభించినప్పటి నుంచి ఈరోజు వరకు రూ. 2.32 కోట్లు విలువైన ఉత్పత్తులు అమ్మకాలు జరిగాయని, ఈ డ్వాక్రాబజార్ నవంబర్ 8వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని కావున అందరూ సందర్శించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని శ్రీ ఏ.కళ్యాణ చక్రవర్తి, ప్రాజెక్ట్ డైరక్టర్, డి.ఆర్.డి.ఏ., విజయనగరం వారు తెలిపారు.

పంచారామ క్షేత్ర దర్శనాలకు విజయనగరం నుండి ప్రత్యేక ఆర్టీసీ బస్సులు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : రానున్న కార్తీక మాసాన్ని పురస్కరించుకుని భక్తుల సౌకర్యార్థం పంచారామ క్షేత్ర దర్శనాలకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు విజయనగరం డిపో మేనేజర్ జె శ్రీనివాసరావు గురువారం తెలిపారు. పంచారామ క్షేత్రాలుగా పేరుగాంచిన అమరావతి (అమరేశ్వరుడు), పాలకొల్లు (క్షీర రామలింగేశ్వరుడు), భీమవరం (సోమేశ్వరుడు), ద్రాక్షారామం (భీమేశ్వరుడు), సామర్లకోట (కొమరలింగేశ్వరుడు) పుణ్యక్షేత్రాలను సందర్శించే విధముగా ఆర్టీసీ సూపర్ లగ్జరీ, అల్ట్రా డీలక్స్, ఎక్స్ప్రెస్ బస్సులు ప్రత్యేకముగా నడుపబడునని తెలిపారు. పంచారామదర్శిని బస్సులు కార్తీకమాసంలో ప్రతీ ఆదివారం అనగా ఈనెల 19 , 26 , డిసెంబర్ 3,10 వ తేదీలలో సాయంత్రం విజయనగరం డిపో నుండి బయలుదేరి మంగళవారం వేకువ ఝామున తిరిగి చేరును. పూర్తి బస్సును బుక్ చేసుకొని బృందాలుగా వెళ్ళు భక్తుల సౌకర్యార్థం వారు ఎక్కే ప్రదేశానికి బస్సు పంపబడును.ఈ స్పెషల్ సర్వీస్ లు టికెట్ ధర సూపర్ లగ్జరీ:1960, అల్ట్రా డీలర్ :1920 , ఎక్స్ ప్రెస్ 1530 గా ఉన్నాయి. టిక్కెట్ల కొరకు %ఎఎఎఖఖంణీఆశీఅశ్రీఱఅవ.ఱఅ% నందు లాగిన్ అయ్యి ఆన్లైన్ ద్వారా గాని లేదా మీ దగ్గరలో వున్న డిపోకు వెళ్ళి టిక్కెట్లను బుక్ చేసుకొనే సౌకర్యం కల్పించబడ్డాయని డిపో మేనేజర్ తెలిపారు మరిన్ని వివరాలకు 99592 25620, 9494331213,7382921380, 7382923683, 9440359596, 7396807373 ఫోన్ నంబర్లకు సంప్రదించవలసినదిగా కోరారు . అదే విధముగా అయ్యప్ప భక్తులకు కూడా శబరిమల యాత్రకు వారు కోరిన విధముగా అయ్యప్ప స్వామి ధర్శానార్ధము బస్సులు ఇవ్వబడును అని తెలియజేశారు భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

8న జరిగే విద్యాసంస్థల బంద్ ని జయప్రదం చేయండి

ఎస్.ఎఫ్.ఐ జిల్లా ఉపాధ్యక్షుడు చినబాబు

విశాలాంధ్ర-శృంగవరపుకోట : నవంబర్ 8న జరిగే విద్యాసంస్థల బంద్ ని జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు వి.చినబాబు కోరారు. ఈ సందర్భంగా గురువారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో నవంబర్ 8న జరిగే బంద్ ని జయప్రదం చెయ్యాలని పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా చిన్నబాబు మాట్లాడుతూ తెలుగు వారి ఆత్మ గౌరవానికి ప్రతీక విశాఖ ఉక్కు కర్మాగారాన్ని కారు చవకగా సంపన్నుడైన అదానీకి దోచి పెడుతున్నారని దీనివలన అభివృద్ధి అయిన విశాఖ రాను రాను వెనుకబడిపోతుందని, పని చేస్తున్న కార్మికులు,వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, భూములు ఇచ్చిన నిర్వాసితులు అన్యాయానికి గురవుతున్నారని, కాబట్టి విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపాలని,సొంత గనులు కేటాయించాలని మరోపక్క రాష్ట్ర పునర్విభజన హామీలలో భాగంగా రాయలసీమ ప్రాంతంలో వలసలను తగ్గించడానికి, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు కడప ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తానని చెప్పిన మాట ఇప్పటికీ నెరవేరలేదని, ఇటీవల జరిగిన పార్లమెంట్ సమావేశాల్లో దాని ఏర్పాటుకు నిధులు లేదని, ఏర్పాటు చేయడం జరగదని బీజేపీ చెప్పడం ఈ రాష్ట్ర ప్రయోజనాలను తుంగలో తొక్కడమేనని,ఆ ప్రాంత భవిష్యత్తుని గాలికి వదలడ మేనని అన్నారు. ఇంత మోసం జరుగుతున్నా ఈ రాష్ట్రంలో ఉన్న అధికార వైసీపీ, ప్రతిపక్ష టీడీపీ,జనసేన మాత్రం బీజేపీ పార్టీకి వంత పడుతున్నాయని, రాష్ట్ర హక్కులను,ప్రయోజనాలను తాకట్టు పెడుతున్నాయని, వారు ఆలోచించి బీజేపీ పై పోరాడాలని, కడప ఉక్కు సాధనకి కృషి చెయ్యాలని, నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలని, విశాఖ ఉక్కు అమ్మకానికి వ్యతిరేకంగా నిలబడాలని లేని పక్షంలో నవంబర్ 8న బంద్ చేపట్టి, విద్యార్థి లోకాన్ని ఐక్యం చేసి విద్యార్థి ఉద్యమాల ద్వారా విశాఖ ఉక్కుని కాపాడుకుంటామని, కడప ఉక్కుని సాధించుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ మండల అధ్యక్ష,కార్యదర్శులు రవి,రమేష్, సోమేశ్, చరణ్, రవి తదితరులు పాల్గొన్నారు.

ఎడ్ గ్రూమ్ బ్లాగ్ రైటింగ్ కాంటెస్ట్‌లో లెండి విద్యార్థులు ప్రతిభ

విశాలాంధ్ర-డెంకాడ: లెండి విద్యార్థులు ఎడ్‌గ్రూమ్ బ్లాగ్ రైటింగ్ కాంటెస్ట్ లో అవార్డులు కైవసం చేసుకోవడం ద్వారా తమ రచనా నైపుణ్యాన్ని పెంపొందించుకున్నారని సంస్థ వైస్ ప్రిన్సిపాల్ డా హరిబాబు తమ్మినేని తెలిపారు. లెండి ఆన్ల ప్రయోగ శాల వేదికగా జరిగిన ఈ అవార్డు ప్రదానోత్సవం, విదేశీ ఎడ్యుకేషనల్ కన్సల్టెన్సీ అయిన స్టైలార్క్ మద్దతుతో యువతలో రైటింగ్ స్కిల్స్‌ను పెంపొందించే లక్ష్యంతో జరిగిన పోటీకి ముగింపు పలికింది. ఎడ్గ్రూమ్, విద్యావంతుల మధ్య నెట్‌వర్కింగ్‌కు అంకితమైన ఒక ఆన్లైన్ వేదిక మరియు ఈ వేదిక యువతలో రచనా పటిమను ప్రోత్సహించడానికి బ్లాగ్ రైటింగ్ ఛాలెంజ్‌ని నిర్వహించింది. ఎడ్‌గ్రూమ్ వెబ్ పేజీలోని లైక్‌లు మరియు కామెంట్‌ల ఆధారంగా పీర్ ఎవాల్యుయేషన్ సిస్టమ్‌ను ఉపయోగించి విజేతలను ప్రకటించింది. లెండిలోని 538 మంది మూడవ-సంవత్సరం విద్యార్థులకు వారి వ్రాత సామర్థ్యాలను ప్రదర్శించడానికి ఈ పోటీ ఒక వేదికను అందించింది. మూడవ సంవత్సరం కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ విద్యార్థిని హషిత ఈ పోటీలో విజేతగా నిలిచి, ప్రతిష్ఠాత్మకమైన మొదటి బహుమతిని సాధించింది. కంప్యూటర్ సైన్స్ అండ్ సిస్టం ఇంజినీరింగ్ (సీఎస్ఎస్ఈ) విభాగంలో తృతీయ సంవత్సరం చదువుతున్న స్నేహలతారెడ్డి, భవ్య సాయి కీర్తి ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. అదనంగా, 50 మంది ప్రశంసా పత్రాలను అందుకున్నారు. విద్యార్థుల విజయాలను పురస్కరించుకుని స్టైలార్క్ విజేతలకు శుభాకాంక్షలను అందించింది. స్టైలార్క్ అయిన డాక్టర్ సతీష్ కూచిపూడి, విదేశాలలో అడ్మిషన్లు పొందడంలో ఆంగ్ల ప్రావీణ్యం యొక్క కీలక పాత్రను, ఉన్నత విద్యను అభ్యసించడంలో బలమైన భాషా నైపుణ్యాల ప్రాముఖ్యత గురించి చెప్పగా ఎడ్‌గ్రూమ్ వ్యవస్థాపకుడు శ్రీ వెంకటేష్ పాణ్యం, పాల్గొనేవారిలో నెట్‌వర్క్‌ను పెంపొందించడంలో మరియు అవసరమైన వ్రాత నైపుణ్యాలను పెంపొందించడంలో బ్లాగ్ రైటింగ్ వంటి కార్యక్రలాపాల యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేశారు. ఈ కార్యక్రమంలో స్విగ్గీకి చెందిన డేటా సైంటిస్ట్ శ్రీ విశ్వనాథ్ గంగవరం హాజరై, ఐటి రంగంలో లాభదాయకమైన కెరీర్‌లను ఆశించే ఇంజనీరింగ్ విద్యార్థులు తీసుకుంటున్న చొరవను అభినందించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ వివి రామారెడ్డి, పోటీ విజయవంతానికి దోహదపడిన సమిష్టి కృషిని అభినందించారు. ఈ పోటీ వ్యక్తిగత విజయాల వేడుకగా మాత్రమే కాకుండా లెండిలో పెంపొందించిన సహకార స్ఫూర్తి మరియు విద్యా నైపుణ్యానికి నిదర్శనంగా కూడా ఉపయోగపడిందని, విద్యార్థుల ప్రతిభను ప్రదర్శించడమే కాకుండా భవిష్యత్తు కోసం అవసరమైన నైపుణ్యాలను కలిగి ఉన్న సుసంపన్నమైన వ్యక్తులను పెంపొందించడంలో సంస్థ యొక్క నిబద్ధతను బలపరిచిందని ఆంగ్ల ఆచార్యులు మరియు సంస్థ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ హరిబాబు తమ్మినేని తెలిపారు. సెషన్‌లో వైస్ ప్రిన్సిపాల్ ఆఫ్ అకడమిక్స్, ప్రొఫెసర్ కె. నరసింహం, అన్ని విభాగాల అధిపతులు, డాక్టర్ ఎం. రాజన్‌బాబు, డాక్టర్ కె. సుబ్రమణ్య, డాక్టర్ సతీష్ పూజారి, డాక్టర్ రాజేందర్, జి. సతీష్, శైలజ పాల్గొన్నారు. టీమ్ ఇంగ్లీష్ సెషన్‌ను చూసుకుంది.

110 మందికికంటి వైద్య పరీక్షలు

విశాలాంధ్ర-వంగర: మండల కేంద్రం వంగర లోసత్యసాయిబాబా 98వ జన్మ దిన సందర్భంగా వంగర మాస్టర్ మైండ్స్ పాఠశాలలో నిర్వహించిన కంటి వైద్యశిబిరం లో 110 మంది కి కంటి పరీక్షలు చేశారు. తిరుపతి నవజీవన్ సంస్థ అధ్యక్షులు డా,, కే శ్రీధర్ ఆచార్య వారి ఆర్థిక సహా యం, వై ఎస్ ఆర్ కంటి వెలుగు పథకం లో భాగంగా గురువారం విశాఖ శంకర్ ఫౌండేషన్ డాక్టర్ జాక్సన్, కోర్డినేటర్ సి హెచ్ వెంకట రమణ వైద్య బృందంఈ 110 కి తనిఖీలు నిర్వహించారు. పరీక్షలు చేసుకొన్నవారిలో 65 మంది కేటారాక్ట్ ఆపరేషన్ కు ఎంపిక య్యారు.వీరిని శంకర ఫౌండేషన్ వారి బస్సులో కంటి ఆపరేషన్ కు విశాఖ తరలించ నున్నట్లు శంకర ఫౌండేషన్ సిబ్బంది తెలిపారు. మిగతా 50 మందికి అవసరమైన కంటి డ్రాప్స్,మందులు అందజేశారు.ఈ కార్యక్రమం లో వంగర పి హెచ్ సి సిహెచ్ చోక్కాపు రామారావు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, ఈ ఓ ఎం మిరియాల నర్సింగరావు స్పందన సంస్థ అధ్యక్షులు సాదెం వెంకటరమణ బొత్స గణపతి వివేక్ మాస్టర్ మైండ్స్ ప్రిన్సిపాల్ బి ఈశ్వర్ రావు వివిద గ్రామాల నుంచి కంటి వైద్యశిబిరం లో కంటి తనిఖీలు చేసుకున్న వారు తదితరులు పాల్గొన్నారు.

నవంబర్ 4 న నూతన అన్న ప్రసాద భవనం ప్రారంభం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : శ్రీ పంచముఖాంజనయ నిత్య అన్న ప్రసాద వితరణ ట్రస్ట్ వారిచే నిర్మించబడిన నూతన అన్న ప్రసాద భవనం నవంబర్ 4 వ తేదీన ఉదయం 8.16 నిమిషాలకు ఉపసభాపతి కోలగట్ల వీరభద్రస్వామి ప్రారంభిస్తున్నట్లు ప్రోజెక్టు ఛైర్మన్ బొడ్డ సత్యనారాయణ గురువారం స్థానిక శ్రీ పంచముఖాంజనేయ స్వామి దేవాలయం వద్ద జరిగిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు కోలగట్ల వీరభద్రస్వామి సూచనలతో వృద్ధులకు,అనాధలకు పుల్కాలు, పప్పు ఉచితంగా అందజేయుటకు పుల్కాయూనిట్ ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. ఈ యూనిట్ ను ప్రముఖ వ్యాపారవేత్త కేదారిశెట్టి సీతారామమూర్తి (రాంపండు) సమర్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెంటపాటి కామరాజు, గోకవరపు ఉదయ్, నాదం, కల్లూరు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

15న చలో విజయవాడ కార్యక్రమంను జయప్రదం చేయండి!

విశాలాంధ్ర -సీతానగరం: లౌకికవాదం, ప్రజాస్వామ్యం పరిరక్షణ, అసమానతలు లేని అభివృద్ధి కోసం, సిపిఎం పార్టీ ప్రజా రక్షణ భేరి పేరున ఛలో విజయవాడ కార్యక్రమాన్ని నవంబర్ 15 న ఉదయం 10 గంటలకు బి.ఆర్.టి.ఎస్ రోడ్డు నుండి మహా ప్రదర్శన, ఉదయం 11 గంటలకు ఎంబి స్టేడియం(అజిత్ నగర్)లో బహిరంగ సభ లో సభాధ్యక్షులు కామ్రేడ్ వి.శ్రీనివాసరావు గారు (సిపిఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి,)ప్రధాన వక్తలుగా కామ్రేడ్ సీతారామ్ ఏచూరి,(సిపిఐ(ఎం) అఖిల భారత ప్రధాన కార్యదర్శి) కామ్రేడ్ బి,వి రాఘవులు (సిపిఐ ఎం పొలిట్ బ్యూరో సభ్యులు) పాల్గొంటున్నారు, గతంలో విశాఖ ఉక్కు సాధన కోసం,ఎన్టీఆర్ ప్రభుత్వాన్ని అక్రమంగా రద్దు చేసినప్పుడు ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడం కోసం,చంద్రబాబు విద్యుత్ చార్జీలు పెంచినప్పుడు బషీర్ బాగ్ పోరాటంలో తెలుగువాడి సత్తా ఏమిటో చూపించాం. ఇప్పుడు మళ్లీ అటువంటి మరొక మహోద్యమం కోసమే సిపిఐ(ఎం) ప్రజారక్షణభేరి మోగిస్తుంది. అందరూ కదలిరండి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం రాష్ట్రంలో అసమానతలు లేని అభివృద్ధిని సాధిద్దాం. ఈ రోజు సీతానగరం మండల కార్యాలయం వద్ద సిపిఐ (ఎం)మండల కార్యదర్శి రెడ్డి ఈశ్వరరావు, సిపిఐ(ఎం) మండల నాయకులు గవర వెంకటరమణ పోస్టర్ విడుదల చేశారు.

సచివాలయ పునఃప్రారంభ పనులకు ఎమ్మెల్సీ శంఖుస్థాపన

విశాలాంధ్ర-శృంగవరపుకోట: ఎస్.కోట మండలం, మూలబొడ్డవర గ్రామం లో ఉపాధిహామీ నిధులు రూ.43.60 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన పనులు మధ్యలో ఆగిపోయిన కారణంగా, అసంపూర్తిగా ఉన్న గ్రామ సచివాలయ నూతన భవనం పునఃప్రారంభించి పూర్తి చేసే పనులకు జరిగిన శంఖుస్థాపన పూజా కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, వైస్ ఎం.పి.పి సుధారాజు దంపతులు గురువారం హాజరయ్యారు. కార్యక్రమంలో ఎస్.కోట ఎం.పి.పి సండి సోమేశ్వరరావు, మాజీ ఎం.పి.పి ఒంటి అప్పారావు, కిల్తంపాలెం సర్పంచ్ సుంకరి ఈశ్వరరావు, పెదఖండేపల్లి ఎం.పి.టి.సి బోదల దేముడు, స్థానిక వైస్ సర్పంచ్ అప్పారావు, మాజీ వైస్ సర్పంచ్ వల్లభరావు, నాయకులు మురళీరాజు, సన్యాసిదేముడు, సుకరి బుల్లి, రామకృష్ణ, శంకర్, శంకరరావు, స్థానిక మహిళలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

శేఖర్ కు ఘన సత్కారం



విశాలాంధ్ర -పార్వతీపురం: జిల్లా కలెక్టరు కార్యాలయంలో సి. సెక్షను సూపరింటెండెంటుగా పనిచేస్తున్న డి. శేఖర్ కువిశాఖపట్నం జిసిసి జిల్లా మేనేజరు కార్యాలయంలో సీనియర్ మేనేజరుగా డిప్యుటేషను పై వెడుతున్న సంధర్భంగా కలెక్టరేట్ సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సంధర్భంగా గురువారం కలెక్టరు కార్యాలయం సమావేశమందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సిబ్బంది ఆయన సేవలను కొనియాడారు. శాలువా, పుష్ప గుచ్ఛంతో సన్మానించారు. సన్మాన కార్యక్రమంలో కలెక్టరు కార్యాలయ పరిపాలనాధికారి ఆర్. ఉమామహేశ్వరరావు, సూపరింటెం డెంటు జిల్లారెవిన్యూ అసోసియేషను అధ్యక్షులు శ్రీరామ్మూర్తి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఐసీడీఎస్ లో జిల్లా కో ఆర్డినేటర్, ప్రోజెక్టు సహాయకుల పోస్టుల కోసం దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర-పార్వతీపురం: పార్వతీపురం, జిల్లా మహిళా శిశు సంక్షేమ మరియు సాధికారత అధికారిణి కార్యాలయంలో కాంట్రాక్టు పద్ధతిన జిల్లా కోఆర్డినేటరు, ప్రోజెక్టు సహాయకుల పోస్టులు కాంట్రాక్ట్ పద్ధతిన ఒక సంవత్సర కాలం భర్తీకి గాను అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానించడమైనదని జిల్లా మహిళా శిశు సంక్షేమ సాధికారత అధికారిణి ఎం.ఎన్.రాణి తెలిపారు. అర్హత, నిర్ణయ ప్రమాణాలు తదితర పూర్తి వివరములు మరియు నిర్దేశిత దరఖాస్తు ఫారం కొరకు మరియు దరఖాస్తు చేయగోరు అభ్యర్తులు నిర్దేశిత దరఖాస్తూ ఫారం ను, అర్హతలకు సంబందించిన అన్నిసర్టిఫికేట్ల నకళ్ళు గజిటెడ్ అధికారి వారిచే అటేస్టేషన్ చేయించి, వాటిని పూర్తి చేసిన దరఖాస్తుతో జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ మరియు సాధికారత అధికారిణి వారి కార్యాలయం, ఆర్.సి.యం. హైస్కూలు, పార్వతీపురం మన్యం వారికి ఈనెల 10లోగా అందజేయాలని కోరారు.

తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారికి రూ.10వేలు పింఛన్ అందించిన ఎమ్మెల్సీ..



విశాలాంధ్ర -శృంగవరపుకోట: ఎస్.కోట మండలం, మూలబొడ్డవర గ్రామానికి చెందిన 8వ తరగతి చదువుతూ తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చి.బిడ్డ సుస్మిత (తండ్రి రామకృష్ణ-తల్లి అరుణజ్యోతి) కు ప్రతినెల చికిత్స నిమిత్తం మంజూరైన నూతన పింఛన్ రూ.10వేలు ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, వైస్ ఎం.పి.పి సుధారాజు దంపతులు గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.కోట ఎం.పి.పి సండి సోమేశ్వరరావు, మాజీ ఎం.పి.పి ఒంటి అప్పారావు, కిల్తంపాలెం సర్పంచ్ సుంకరి ఈశ్వరరావు, పెదఖండేపల్లి ఎం.పి.టి.సి బోదల దేముడు, స్థానిక వైస్ సర్పంచ్ అప్పారావు, మాజీ వైస్ సర్పంచ్ వల్లభరావు, నాయకులు మురళీరాజు, సన్యాసిదేముడు, సుకరి బుల్లి, రామకృష్ణ, శంకర్, శంకరరావు, స్థానిక మహిళలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఈఎఎస్ స్టేట్ ఎడ్యుకేషనల్ అస్సెస్మెంట్ సర్వే-2023

విశాలాంధ్ర-గరివిడి: ఎస్ఈఎఎస్ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా నవంబర్ 3వ తేదీన జరుగుతుంది. ఈ పరీక్ష కేవలం 3వ., 6వ., 9వ తరగతి విద్యార్థులకు మాత్రమే.., ఈ పరీక్షకు గరివిడి మండలం నుంచి 20 పాఠశాలలను (ప్రైవేట్ 6., మండల పరిషత్ 2., కెజిబివి 1., జెడ్పి హై స్కూల్ 9., ప్రాథమిక ఉన్నత పాఠశాల 2) ఎంపిక చేయడం జరిగింది.., 6వ తరగతి విద్యార్థులకు 5వ తరగతి సిలబస్.., 9వ తరగతి విద్యార్థులకు 8వ తరగతి సిలబస్ పై పరీక్ష నిర్వహించబడుతుంది.., ఈ పరీక్ష కంప్యూటరైస్డ్ (బబ్లింగ్) ఆధార పరీక్ష.., విద్యార్థుల సామార్ధ్యాలను అంచనా వేయుటకు ఈ పరీక్షను నిర్వహించడం జరుగుతుంది.., ఈ పరీక్షకు కాలము., 3వ తరగతి 60 నిముషాలు.., 6వ తరగతి 75 నిముషాలు.., 9వ తరగతి 90 నిముషాలు.., ఈ కార్యక్రమం జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది. దీనికి పరిశీలన అధికారులుగా జిల్లా విద్యాశాఖ.., సర్వశిక్ష.., జిల్లా విద్యా శిక్షణ సంస్థ (డైట్) వ్యవహరిస్తున్నారు. ఈ పరీక్షకు ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్లు గా డిగ్రీ కళాశాల విద్యార్థులను వినియోగిస్తున్నారు. 'రేండం' పద్ధతిలో విద్యార్థులను ఎంపిక చేసి తరగతి లో 30 మందికి మాత్రమే ఈ పరీక్షను నిర్వహిస్తారు. ఈ కార్యక్రమం కొరకు అవగాహనా సదస్సు., మండల విద్యా వనరుల కేంద్రం (ఎంఈ) లో గరివిడి నందు ఎంఈఓ పి.రామారావు ఆధ్వర్యంలో నిర్వహించారు.

అందరి సహకారం, సమన్వయంతో ఆనందంగా అమ్మ పండుగ

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : అందరి సహకారం, సమన్వయంతో అమ్మ పండుగను ఆనందంగా జరుపుకున్నామని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి పేర్కొన్నారు. ఈరోజు పైడితల్లమ్మ చదురుగుడి వద్ద జాతర సమయంలో సిరిమాను తయారీదారులను సత్కరించే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పైడితల్లమ్మ జాతరలో సిరిమాను అత్యంత ప్రాధాన్యతను సంతరించుకుంది. అటువంటి సిరిమానును రూపుదిద్దిన తాళ్లపూడి సోమినాయుడు, కోరాడ నారాయణ, కే.రమణ, మహంతి జగన్నాథం, గురాన బుల్లి, గన్నేవరపు శ్రీనులను ఉచితరీతిన సత్కరించారు. పూలమాలలు వేసి శాలువులతో సత్కరించారు. పైడితల్లమ్మ చిత్రపటాలను బహూకరించారు. కొంత ధన సహాయాన్ని కూడా అందజేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి మీడియాతో మాట్లాడుతూ ఉత్తరాంధ్రకే తలమానికంగా నిలుస్తున్న పైడితల్లి అమ్మవారి సిరిమానోత్సవం అత్యంత వైభవంగా జరగడంలో అందరి సహకారం మరువరానిదని అన్నారు. ఎన్నడూ లేని విధంగా ఎంతో సరదా సందళ్ళతో సిరిమాను జాతర జరిగిందని ఆనందాన్ని వ్యక్తం చేశారు. లక్షలాదిమంది భక్తులు తరలివచ్చినా ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు తీసుకున్న ముందస్తు చర్యలు అభినందనీయం అన్నారు. జాతర సమయంలో ప్రముఖుల తాకిడి తగ్గడంతో సామాన్య భక్తులకు అమ్మవారి దర్శన భాగ్యం సరళతరంగా లభించింది అన్నారు. ఇకపోతే జాతరకే ప్రధానమైన సిరిమాను రూపకల్పనలో తరతరాలుగా వస్తున్న ఆయా కుటుంబాల వారు మంచి నైపుణ్యంతో ఆకర్షణయంగా తీర్చిదిద్దారన్నారు. శీల కట్టడం నుండి పీఠాన్ని అమర్చే వరకు ఎంతో నైపుణ్యం ప్రదర్శించారని అన్నారు. అందువల్ల వారిని సత్కరించుకోవడం మన కర్తవ్యం అని భావించామన్నారు. దీనివల్ల వారు పడ్డ కష్టాన్ని ప్రోత్సహించడమే కాకుండా రాబోవు తరాలకు సిరిమాను తయారు చేసే విధానాన్ని తెలియపరిచే అవకాశం ఉంటుందన్నారు. పైడితల్లమ్మ జాతరను సజావుగా నిర్వహించి అందరి మన్ననలను పొందుతున్న అధికారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సహాయ కమిషనర్ సుధారాణి, తాహసిల్దార్ కోరాడ శ్రీనివాసరావు, పూజారి బంటుపల్లి వెంకట్రావు, దేవస్థానం పాలకమండలి సభ్యులు, పైడిమాంబ సేవా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.